


# స్వర్ణగిరి దేవాలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

2వ పేజీలో..

నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 28, ఫిబ్రవరి 2025 16 పేజీలు





# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్.. ప్రశాంతం

సూర్యాపేట జిల్లాలో 94.97, నల్లగొండ జిల్లాలో 94.66, యాదాద్రి భువనగిరి జిల్లాలో 96.54 శాతం పోలింగ్

కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు

బందోబస్తు నడుమ రిసెప్షన్ కేంద్రానికి తరలించిన బ్యాలెట్ బాక్సులు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) : వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ గురువారం ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఓటర్లు త్వరగా కేంద్రానికి వచ్చి ఓట్లు వేసినప్పటికీ పోలింగ్ సమయం ముగిసేంతవరకు సిబ్బంది తమ విధులను నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ ముగియగానే బ్యాలెట్ బాక్స్ లను భారీ భద్రత నడుమ నల్లగొండలోని రిసెప్షన్ సెంటరుకు తరలించారు. సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కలెక్టర్లు తేజస్ నందలాల్ పవర్ ఇలా త్రిపాఠి హనుమంతరావు లు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.

2 లో..

## ఎన్.జి కళాశాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

8వ పేజీలో...



## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

9వ పేజీలో..





2 లో..

# తేలిన లెక్క

-కసరత్తును పూర్తి చేసిన అధికారులు

-త్వరలో ప్రారంభించనున్న ఇందిరమ్మ ఇండ్లు

భువనగిరి, ప్రభాతవార్త : దశాబ్దకాలంగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ఎట్టకేలకు మోక్షం లభించనుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాల అమలులో భాగంగా ఇందిరమ్మ పథకంలో లబ్ధిదారుల ఎంపికకు శ్రీకారం చుట్టింది. గత నెల 21 నుంచి 24 వరకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. తొలి విడత పైలెట్ ప్రాజెక్టు కింద ఉమ్మడి జిల్లాలో 71 గ్రామాలను ఎంపిక చేసింది. అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 17, సూర్యాపేట జిల్లాలో 23, నల్గొండ జిల్లాలో 31 గ్రామాల్లో ఇందిరమ్మ పథకం కింద లబ్ధిదారుల ఎంపికకు సంబంధిత అధికారులు కసరత్తు పూర్తి చేశారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 గ్రామాల పరిధిలో 11,044 మందిని అర్హులుగా గుర్తించి జనవరి 26న లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ ఉత్తర్వులను అందజేశారు. రాత్రికి రాత్రే పైలెట్ గ్రామాల కింద ఎంపిక చేసిన లబ్ధిదారులను గుర్తించడంలో కొన్ని అవకతవకలు జరిగాయని పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఇందులో భాగంగా ఇటీవల గృహనిర్మాణ శాఖ ధికారులు క్షేత్రస్థాయిలో మరోవారం లబ్దిదారుల ఎంపికకు వడపోత చేశారు. తొలుత సొంత స్థలాలు ఉండి ఇండ్లు లేని

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

(మొదటి పేజీ తరువాయి..)

ఆయా జిల్లాల ఎస్పీలు కూడా పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పరిస్థితిని సమీక్షించారు. పకడ్బందీగా పోలింగ్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తపడ్డారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 200 కిలోమీటర్ల పరిధి వరకు ఎవరిని అనుమతించలేదు. ఆంక్షలు విధించారు. సూర్యాపేట జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 2664 మంది ఓటర్లు జిల్లాలో ఉండగా 25 30 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు . 94. 97 పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. నల్లగొండ జిల్లాలో 37 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 4683 మంది ఓటర్లు ఉండగా 4433 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 94. 66 పోలింగ్ నమోదయింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 984 మంది ఓటర్లు ఉండగా 950 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 96.54 పోలింగ్ నమోదయింది. వివరాలను ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రకటించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద అదనపు బలగాలను ఏర్పాటు చేశారు. ఎస్పీలు నిరంతరం పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తూ పరిస్థితిని సమీక్షించారు. ఎక్కడ కూడా సమస్యలు ఉత్పన్నమైన దాఖలాలు లేవు. ప్రతి రెండు గంటలకు ఒకసారి అధికారులు పోలింగ్ శాతాన్ని ప్రకటించారు. ఎప్పటికప్పుడు పోలింగ్ సరళి పరిశీలిస్తూ వివరాలను తెలియజేశారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి ఓటింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. 19 మంది అభ్యర్థులు పోటీ చేసిన సంగతి తెలిసిందే. జంబో బ్యాలెట్ బాక్సులు కూడా ఏర్పాటు చేశారు. పోలింగ్ సమయం ముగియగానే అధికారుల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లను సీజ్ చేసి వచ్చిన వాహనాల్లోనే ఎక్కడ ఆపకుండా రిసెప్షన్ సెంటర్ నల్లగొండకు భారీ బందోబస్తు నడుమ తరలించారు. ఎక్కువ శాతం కేంద్రాల్లో తక్కువ సంఖ్యలో ఓటర్లు ఉండడంతో త్వరగా పోలింగ్ పూర్తయింది. ఎక్కువగా పురుష ఓటర్లే ఉన్నారు. ఏది ఏమైనాప్పటికీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. మార్చి మూడవ తేదీన కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. స్ట్రాంగ్ రూముల్లో బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచారు. అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమై ఉంది.

# యాదగిరీషుని వార్షిక బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు

**-మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభం**

**-ఆకట్టుకోనున్న సినీ ప్రముఖుల సాంస్కృతిక కార్యక్రమాలు**

**-ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న గరికపాటి నరసింహారావు ప్రవచనాలు**

**-వివరాలు వెల్లడించిన ఈవో ఏ.భాస్కరరావు**



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు అయ్యాయి. ఈ మేరకు వివరాలను దేవస్థాన కార్యనిర్వాహణాధికారి (ఈవో) ఏ.భాస్కరరావు గురువారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. 1వ తేదీన విశ్వక్సేన ఆరాధన, స్వస్తివాచనం, రక్షాబంధనం, మృత్సంగ్రహణం, అంకురారోపణంతో మొదలవ్వనున్నాయని, 2వ తేదీ అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, భేరీపూజ, దేవతాహ్వానం, హవనం జరగనున్నాయని, 3వ తేదీన స్వామి వారు మత్స్యావతార అలంకార సేవ, వేదపారాయణములు ప్రారంభం, శేష వాహన సేవ, 4వ తేదీన వట పత్రశాయి అలంకార శేవ, హంసవాహన సేవ,5వ తేదీన శ్రీకృష్ణాలంకారం, పొన్న వాహన సేవ, 6వ తేదీన గోవర్ధనగిరి అలంకార సేవ, సింహవాహన సేవ, 7వ తేదీ జగన్మోహిని అలంకార సేవ, అశ్వవాహన సేవ జరగనున్నాయని తెలియజేశారు. అదేవిధంగా స్వామి వారి ఎదుర్కోలు ఉత్సవం జరగనుందని పేర్కొన్నారు. 8వ తేదీన శ్రీరామ అలంకారం, గజవాహన సేవ, శ్రీస్వామి వారి కళ్యాణ మహోత్సవం, 9వ తేదీన శ్రీమహావిష్ణు అలంకారం, గరుడ వాహన సేవ, దివ్యవిమాన రథోత్సవం, 10వ తేదీన మహాపూర్ణాహుతి, చక్రతీర్థం, దేవతోద్వాసన, దోపు ఉత్సవం, 11వ తేదీన శ్రీస్వామి వారి అష్టోత్తర శతఘటాభిషేకం, శ్రీస్వామి వారి శృంగార డోలోత్సవంతో ఉత్సవ సమాప్తి జరగనుందని వెల్లడించారు.

**-ఆకట్టుకోనున్న సినీ ప్రముఖుల సాంస్కృతిక కార్యక్రమాలు**

ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఈవో భాస్కరరావు తెలియజేశారు. 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.గరికపాటినరసింహారావుచే నృసింహ వైభవంపై ఆధ్యాత్మిక ప్రవచనం, 4వ తేదీన ప్రముఖ సినీ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్, వారి బృందం చే భక్తి సంగీత విభావరి, 5వ తేదీన ప్రముఖ జానపద సినీ నేపథ్య గాయని తేలు విజయచే భక్తి సంగీత కార్యక్రమం, 6వ తేదీన ప్రముఖశాస్త్రీయ సంగీత విద్వాంసులు, టీటీడీ ఆస్థాన విధ్వాంసులు అయిన గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్‌చే అన్నమాచార్య సంకీర్తన విభావరి, 7వ తేదీన అన్నమయ్య పదకోకిల పద్మశ్రీ డా.శోభారాజ్‌చే భక్తి సంగీత విభావరి, 9వ తేదీన ప్రముఖ గాయకులు సంగీత దర్శకులు కోమాండూరి రామాచార్యులు, వారి బృందంచే భక్తి సంగీత విభావరి వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

అదేవిధంగా బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని యాగశాలలో హోమం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి వచ్చే సామాన్య భక్తుల కొరకు సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు టోల్‌ప్లాజా వద్ద మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, ప్రభుత్వం నుంచి సానుకూలత వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా స్వామి వారి కళ్యాణానికి ప్రత్యేక వేదికను సైతం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. అదేవిధంగా స్థానికుల కొరకు స్వామి వారి ఉత్సవ వివరాలు తెలిసేలా, స్వామి వారికి నిర్వహించే తిరువీధి సేవలో ఉపయోగించే వాహనాల సేవ విశిష్టత తెలిసేలా స్వామి వారి ఆర్జిత సేవల అనంతరం ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి అవగాహన కల్పించనున్నట్లు తెలియజేశారు. కావున భక్తులు అధిక సంఖ్యలో శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులవ్వాలని ఆయన కోరారు.

# స్వర్ణగిరి దేవాలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని స్వర్ణగిరి దేవాలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీమాన్ మానేపల్లి రామారావు ఆధ్వర్యంలో ద్వార తోరణ పూజ నిర్వహించి యాగశాల ప్రవేశం చేశారు.ఆలయంలోని యాగశాల లో చతుస్థానార్చన, మూర్తి కుంభ హోమములు చేశారు. అనంతరం ఇష్టి యాగశాలలో సకలశత్రు బాధలు, రోగ నివారణకు ధన్వంతరి ఇష్టి హవనమును నిర్వహించారు. స్వామివారు ఉభయ దేవరులతో కలిసి స్వర్ణ కల్పవృక్ష వాహనం మీద కొలివిదీరి అంగరంగ వైభవంగా ఆలయ తిరుమాడ వీధులలో విహరిస్తూ గోవింద నామస్మరాల మధ్య భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు.

## తేలిన లెక్క

(మొదటి పేజీ తరువాయి..)

లబ్దిదారులకు ఇండ్ల మంజూరులో ప్రాధాన్యత ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా 763 మంది లబ్దిదారులను తుది జాబితాలో అర్హులుగా గుర్తించారు. ఆలేరు మండలంలోని మంతపురిలో 47 మందికి, ఆత్మకూరు (ఎం) మండలం తిమ్మాపురంలో 31 మందికి, మోటకొండూరు మండలం కదిరేనుగూడెం గ్రామంలో 11 మంది, రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామంలో 35 మంది, బొమ్మలరామారం మండలం బోయినపల్లి గ్రామంలో 18 మంది, తుర్కపల్లి మండలం కొనాపూర్ గ్రామంలో 17 మంది, యాదగిరిగుట్ట మండలం సైదాపురంలో 65 మంది, గుండాల మండలం బుజ్జబావిగ్రామంలో 25 మంది, భువనగిరి మండలం బండసామారం గ్రామంలో 115 మంది, బీబీనగర్ మండలం ఉత్రవెల్లి గ్రామంలో 53 మంది, పోచంపల్లి మండలం బొంతమామిడి గ్రామంలో 67 మందికి, వలిగొండ మండలం నాతళ్లగూడెం గ్రామంలో 22 మందికి, నారాయణపురం మండలంలో పోతులాపురం గ్రామంలో 24 మందికి, చౌటుప్పల్ మండలంలో మసీద్‌గూడెం గ్రామంలో 41 మంది, రామన్నపేట మండలం ఉత్తటూర్ గ్రామంలో 87 మంది, అడ్డగూడూరు మండలం మానాయిగుట్ట గ్రామంలో 53 మందికి, మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో 46 మంది చొప్పున, యాదాద్రి భువనగిరి జిల్లాలో 763 మంది లబ్దిదారులను ఇందిరమ్మ ఇండ్లు తుది జాబితాలో లబ్దిదారులను అర్హులుగా తేల్చారు. వాస్తవంగా గత నెల 21 నుంచి 24 వరకు నిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్ల మంజూరు కోసం 1,08,012 మంది దరఖాస్తు చేసుకున్నారు. నల్గొండ జిల్లాలో 47,471, సూర్యాపేట జిల్లాలో 28,225, యాదాద్రి భువనగిరి జిల్లాలో 32,316 మంది లబ్దిదారులు ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరు చేయాలని దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పైలెట్ గ్రామాలకే కాకుండా నిలువ నీడ లేని నిరుపేద లబ్దిదారులందరికి ఇండ్లు మంజూరు చేసి గుడిసె లేని గ్రామాలుగా తీర్చి దిద్దేందుకు ఏ మేరకు అధికార యంత్రాంగం స్పష్టమైన ప్రణాళికలను రూపొందిస్తుందో వేచి చూడాల్సిందే.

# యాదగిరిగుట్ట పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎమ్. హనుమంతరావు యాదగిరిగుట్ట పోలింగ్ కేంద్రం 128 లో గల పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎలక్షన్ అధికారుల పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.

# సాగర్ నియోజకవర్గం లో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

### 388 ఓట్ల గాను 366 ఓట్లు పోల్

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:** నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి గురువారం నిర్వహించిన పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ సంఘటన లేకుండా ప్రశాంతంగా ముగిసింది. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 388 మంది ఉపాధ్యాయుల ఓట్లు కలిగి ఉండగా వారిలో 366 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో పురుషులు 252 మంది మహిళలు 114 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా మొత్తంగా 94.32 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. పెద్దవూర మండలానికి చెందిన 191 పోలింగ్ స్టేషన్ ను నాగార్జునసాగర్ లోని విజయపురిలో ఏర్పాటు చేశారు. ఇక్కడ 103 గాను వాస్తవంగా 100 ఓట్లు మాత్రమే ఉన్నాయి. మూడు ఓట్లు డబల్ పేర్లు నమోదు అయినట్లు అధికారులు గుర్తించారు. అదేవిధంగా అనుమల మండలంలో కూడా 92 పేర్లు నమోదు ఉండగా అందులో కూడా ఒక పేరు డబలాగా నమోదు అయినట్లు ముందుగానే గుర్తించారు. అనుముల మండలంలో 91 ఓట్లకు



గాను 86 ఓట్లు, నిడమనూరు మండలంలో 49 ఓట్ల కు గాను 47, త్రిపురారం మండలంలో 77 ఓట్లకు గాను 75, తిరుమలగిరి (సాగర్) మండలంలో 42 ఓట్లకు గాను 39, పెద్దవూర మండలంలో 103 ఓట్లకు గాను 94 ఓట్లు, గుర్రంపోడు మండలంలో 26 ఓట్ల కు గాను 25 ఓట్లు పోల్ కాగా ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో మండల కేంద్రాల్లోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## బహుజన బిడ్డ పూల రవీందర్ దే విజయం

**నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి27**




నిడమనూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో పూల రవీందర్ దే విజయమని జిల్లా బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మండలి రవికుమార్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బహుజన వాదాన్ని బలంగా వినిపించిన ఉపాధ్యాయ అధ్యాపక పేరుపేరునా బహుజన ఉద్యమాభి వందనాలు కృతజ్ఞతలు తెలియజేశారు ఇదే ఐక్యతను భవిష్యత్తులో జరగబోయే చట్టసభల స్థానిక సంస్థల ఎన్నికలలో మన వాటా సాధించే వరకు ఐక్యంగా ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఉన్నదని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గౌరవ సలహాదారు బొల్లం రవి బీసీ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పిల్లి రాజు సత్యనారాయణ బత్తుల వినీల పండుగ ఏడుకొండలు బొల్లం రాముడు ఆవుదొడ్డి గంగరాజు మండలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# నర్సరీ బిల్లులు రాక..అప్పులు తీరక..

## అయోమయంలో మహిళా సంఘాలు.





**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 27** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా మహిళలకు చేయూత నిస్తూ మహిళ సంఘాలను అభివృద్ధి చేసి, మహిళలను సంపన్నులుగా మార్చాలనే లక్ష్యంతో మహిళా సంఘాలకు కేటాయించిన నర్సరీ బిల్లులు రాక తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక మహిళా సంఘాల మహిళలకు కష్టాలపాలు చేసింది. 202223 ఎస్.జి.హెచ్చ్ మహిళ సంఘాలైన విజయ లక్ష్మి సమభావన సంఘంకు 4,79,000 లక్షల రూపాయలు కేటాయించగా , 2023 2024 సంవత్సరంలో ప్రగతి లక్ష్మి సమభావన సంఘానికి 4,00,000 లక్షల రూపాయలు కేటాయించారు. ప్రతి సంవత్సరం ఎండాకాలంలో పనులు ప్రారంభించి ఎరువును కలిపిన ఎర్ర మట్టిని ప్లాస్టిక్ సంచులలో కూలీలతో నింపి మొక్కలు నాటి మున్సిపాలిటీకి అందజేయడం జరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా మహిళా సంఘాలు అప్పు చేసి ఖర్చు చేసిన బిల్లులు రాకపోవడంతో అనేక కష్టాలు పడుతున్నారు .నందికొండ మున్సిపాలిటీ ,కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగి మహిళలు తమ గోడు విన్నవించుకుంటున్న ఫలితం లేకుండా పోతుంది. మహిళ సంఘాలలో ఉన్న మహిళలను కోటీశ్వరులు చేస్తానన్న ప్రభుత్వాలు , వాళ్లని కోటీశ్వరులు చేయకున్నా పర్వాలేదు కానీ వాళ్ల అప్పుల పాలు కాకుండా ఆత్మహత్యలు చేసుకోకుండా మున్సిపాలిటీలో మహిళ సంఘాలు చేసిన నర్సరీ పనులకు సంబంధించిన బిల్లులు చెల్లిస్తే చాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు సంవత్సరాల పాత నర్సరీ బకాయిలు చెల్లించకుండానే మళ్లీ నందికొండ మున్సిపాలిటీలో పనులు...

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:**



అనుముల మండలం పేరూరు గ్రామంలోని స్వయంభు సోమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం శివ పార్వతుల కళ్యాణం పూజారులు రామలింగేశ్వర శర్మ, ఆలయ పూజారి గంగాపురం రాకేష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళ్యాణానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. కళ్యాణం సందర్భంగా పూలదండలతో పూజారుల నృత్యం ఆకట్టుకుంది. వచ్చిన భక్తులకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రిక్కల కొండరెడ్డి, రామకృష్ణారెడ్డి, బుసిరెడ్డి పాండురంగారెడ్డి, సివ ఆంజనేయులు, యడవల్లి దిలీప్ రెడ్డి, యడవల్లి రాంబాబు, కొండూరు శోభన్ బాబు, పోశం శ్రీనివాస్ గౌడ్, ఈవో వెంకట్ నారాయణ, ధర్మకర్తల సీనయ్య, పెద్ద నరసింహ, యడవల్లి సునీత, జానపాటి వెంకన్న, కొండోజు సైదాచారి, ఆంగోతు పాండు నాయక్, గౌస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాయు లింగేశ్వర ఆలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ,ఫిబ్రవరి ,27:**

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ 9వ వార్డు పరిధిలో బీసీ కాలనీలో వాయు లింగేశ్వర దేవాలయంలో గురువారం నాడు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వాయు లింగేశ్వర దేవాలయంలో లింగోద్భవ కాలంలో ఉప్పల శ్రీపాద శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. మహాశివరాత్రి ఉపవాస దీక్ష ఉపసంహరణ సందర్భముగా ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరైనారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ అభివృద్ధికి సహకరించిన ట్రాన్స్కో రిటైర్డ్



చీఫ్ ఇంజనీర్ బత్తుల రామయ్యను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో బత్తుల నాగరాజు ,వేముల శ్రీకాంత్, బండారు రామాంజనేయులు, బండారు శ్రీనివాస్, బండారు కృష్ణ, బత్తుల నాగ భాస్కర్, బండారు రామసాయి , బత్తుల శ్రీకాంత్ ,తమ్మిశెట్టి విజయకాంత్ ,తమ్మిశెట్టి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంపిపి

...తోకల వెంకన్న ముదిరాజ్



**చండూరు,27ఫిబ్రవరి,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీ 8వ వార్డుకు చెందిన బొమ్మకంటి నరసింహ తల్లి బొమ్మకంటి అంజమ్మ దశదిన కార్యక్రమంలో మాజీ ఎంపిపి తోకల వెంకన్న ముదిరాజ్ గురువారం పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయంగా 10వేల రూపాయలను అందించారు. ఆయన వెంట గండూరి నగేష్,గంట యాదగిరి,బొమ్మకంటి మురళి,సంగెపు నాగరాజు,దొంతరబోయిన వెంకన్న,దొంతరబోయినమహేష్,బొమ్మకంటి శేఖర్,తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**చింతపల్లి,27ఫిబ్రవరి,ప్రభాతవార్త:**


వరంగల్,ఖమ్మం,నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చింతపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ నెంబర్ 198లో 87 మంది ఓటర్లకుగాను 86 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఆర్డీవో రమణరెడ్డి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు.144 సెక్షన్ అమలు చేశారు.బ్యాలెట్ బాక్సులను ఎన్నికల అధికారులు భారీ భద్రతల నడుమ స్ట్రాంగ్ రూముకు తరలించారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు జరుగనుంది. దీంతో వచ్చే సోమవారం అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.



## పార్టీ నాయకుని మృతి పట్ల సంతాపం

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 27**

మండలంలోని తొండ్లాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత ఎద్దయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆయన పార్థివ



దేహానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఎంపీటీసీల ఫోరమ్ మాజీ జిల్లా అధ్యక్షులు నార్కెట్పల్లి మాజీ ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు చల్ల సతీష్, సూరబోయిన ప్రసాద్, మంద శ్రవణ్, శివ, నరేష్,ఇతర పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు.

కోదాడ, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త):

కోదాడ డివిజన్ లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి. సాయంత్రం పోలింగ్ ముగిసే సమయం నాలుగు గంటల వరకు మొత్తం పోలింగ్ 95.22 శాతం నమోదయింది. ఇందులో 420 మంది



పురుషులు కాగా మహిళలు 258 మంది మొత్తం 678 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణానికి చెందిన పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మాతంగి ప్రభాకర్ రావు రత్నకుమారి దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.




# సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

నడిగూడెం, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త):

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన ప్రజలందరూ సమరసిల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు గురువారం నడిగూడెం మండల కేంద్రంలో సీమ గురవయ్య భవనంలో బెల్లంకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు రాష్ట్రంలో అధికారులకు వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 13 మాసాలు పూర్తయినప్పటికీ ఏ ఒక్క వాగ్దానం అమలు చేయలేదని వారన్నారు ఆరు గ్యారెంటీ నేటికీ అమలుకు నోచుకోలేదని ఆయన విమర్శించారు రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు కోటి ఆశలతో ఉన్నారని ఒంటె పెదవుకు నక్క ఆశ పడ్డట్టు పథకాల అమలు కోసం ప్రజలు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచార ఆరుబాటమే తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదని వారు అన్నారు రానున్న కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు



నిర్వహిస్తుందని వారు తెలిపారు ఈ యొక్క సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మండల కమిటీ సభ్యులు కొరట్ల శీను ఏనుగుల వీరాంజనేయులు ఎస్కే లతీమ్ బాబు ఎస్కే మస్తాన్ కన్యబోయిన సైదులు రేఖ తిరుపయా సంపత్ పిచ్చయ్య కాసాని కిషోర్ మల్లెల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



నడిగూడెం, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త):

స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 48 ఓట్లకు గాను 44 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నలుగురు ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకోలేదు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. నాలుగు గంటల వరకు కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఆంక్షలు విధించారు. 144 సెక్షన్ విధించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 200 మీటర్ల వరకు ఎవరిని ఉండనివ్వలేదు. ఆర్డిఓ సూర్యనారాయణ, తాసిల్దార్ సరిత, మునగాల సిఐ, నడిగూడెం ఎస్ఐ తదితరులు పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎవరిని పోలింగ్ కేంద్రంలోకి అనుమతించలేదు.

## నేడు విద్యుత్ సరఫరాల అంతరాయం

నడిగూడెం, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త):

మండలంలోని కరివిరాల విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో అత్యవసర మరమ్మతులు నేడు నిర్వహిస్తున్నందున విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని అసిస్టెంట్ ఇంజనీర్ కే సైదయ్య తెలిపారు. అత్యవసర మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కాగిత రామచంద్రపురం కరివిరాల చెన్నకేశవపురం గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా లో జరుగుతున్న అంతరాయాన్ని గుర్తించి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఎండుతున్న వరి పైర్లు

నడిగూడెం, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త):



మండలంలోని కరివిరాల గ్రామంలో ఎత్తిపోతల పథకాలనుండి సాగునీరు అందక వరి పైరులు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్ 35 ఎత్తిపోతల పథకం కింద రైతులు యాసంగిలో వరి సాగు చేశారు. చివరి భూములకు నిరంతకపోవడంతో ఎండిపోయాయని అన్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వరి సాగు చేయగా నీరందక ఎండిపోవడంతో దిగుబడి తగ్గి పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరి భూములకు నీరు అందేలా మాసి న్యాయం చేయాలని రైతులు మస్తాన్ చంద్రం నరేష్ రసూల్ కోరారు. లేని పక్షంలో దిగుబడి తగ్గి పెట్టిన పెట్టుబడి రాక అప్పుల పాలు కావలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల స్పందించి చివరి భూములకు నీరు అందేలా చూడాలని కోరుతున్నారు.

## బూత్‌ను సందర్శించిన తాండ్ర వినోదరావు

వైరా,ఫిబ్రవరి27,(ప్రభాతవార్త):

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండలం 122వ బూత్‌ని బిజెపి నాయకులు తాండ్ర వినోదరావు, శ్రీదేవి, వాసుదేవరావు పరిశీలించారు. ఆయన వెంట సన్నె ఉదయ్‌ప్రతాప్, భూక్యా శ్యామ్‌రాథోడ్, నెల్లూరి కోటేశ్వరరావు, చావా కిరణ్, వేల్పుల సుధాకర్, వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ, దుందుకూరి కార్తీ, ఏపూరి శ్రీనివాస్, కోసూరు గోపాలకృష్ణ, దోసపాటి కళ్యాణ్, ఒర్సు శ్రీను, పల్లెపోగు వెంకటేష్‌యాదవ్, దోసపాటి కళ్యాణ్, చింతనిప్పు రామారావు, చెరుకూరు కృష్ణారావు, రంగు రమేష్, వల్లెపు అనిల్, కూరగాయల దిలీప్, వాంకుడోతు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి



నడిగూడెం, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్ కోరారు. గురువారం మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో నూతన గ్రామ శాఖ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీ సభ్యులంతా పార్టీ బలోపేతానికి ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియపరిచేందుకు కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు గెలుపుకు కృషి చేయాలన్నారు. యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బడేటి వినోద్ ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి చేకూరి సుమన్ కార్యదర్శి గద్దం వినోద్ కోశాధికారి విమల పొంగు ఉపేందర్ లను ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షుడు పగిళ్ల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో అన్నదానం

మునగాల ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన అధ్యక్షుడు



ఇరుగుర్తి. వీరాచారి మాట్లాడుతూ స్వామివారికళ్యాణం కన్నుల పండుగ గా నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులైనట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సుమారు 500 మందికి అన్న ప్రసాద సమర్పణ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్త ముత్యాల. సత్యనారాయణ ముత్యాల కృష్ణ వెంకటేశ్వర్లు నాగార్జున చారి బాణాల.లక్ష్మణాచార్యులు బంగారప్ప . శ్రీనివాస్, నల్లపాటి. నాగరాజు బొబ్బిలి శ్రీనివాసరెడ్డి ఎలక. ప్రతాపరెడ్డి ఎలక నాగిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

మునగాల ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త




నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటుచేసిన 150వ పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది, ఈ పోలింగ్ కేంద్రంలో ఉదయం8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో మండల వ్యాప్తంగా ఉన్న 65 మంది ఓటర్లకు గాను 56 మంది తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 40 మంది పురుషులు కాగా 16 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 86.15 పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ ఎన్నికలో 9 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకోలేకపోయారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ పరిశీలించి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు, ఎన్నికల ప్రక్రియను స్థానిక తహసిల్దార్ ఆంజనేయులు, ఎస్సై ప్రవీణ్ కుమార్ పర్యవేక్షించగా, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల ఊరేగింపు

మునగాల ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త





శివరాత్రి సందర్భంగా అత్యంత వైభవంగా శివపార్వతుల కళ్యాణం చెరువుగట్టు శివాలయం కమిటీ ,శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయం కమిటీల ఆధ్వర్యంలో గురువారం శివపార్వతుల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమంనిర్వహించారు. ఈసందర్భంగా రామలింగేశ్వర హనుమాన్ దేవాలయ కమిటీ వారు దేవాలయ ఊరేగింపు రథంలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలని పురవీధుల్లో ఊరేగించగా, చెరువు గట్టు పార్వతి గంగాధర స్వామి ఉత్సవమూర్తి విగ్రహాలని దేవాలయ కమిటీ వారు ట్రాక్టర్ పై గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించగా, ప్రతి ఇంటి ముందు మహిళా భక్తులు ఉత్సవ మూర్తి విగ్రహాల రథాల ముందు నీళ్ల ఆరబోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు పార్వతి గంగాధర స్వామి దేవాలయ కమిటీ, శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పెండింగ్ లేకుండా చూడాలి

### -యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

### -పోచంపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*





మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు పెండింగ్ లేకుండా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.గురువారం పోచంపల్లి మున్సిపల్ కార్యాలయం ను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ మున్సిపాలిటీలో పరిధిలో ఉన్న టాక్స్ కలెక్షన్ ఇప్పటివరకు ఎంత జరిగిందని, 49 శాతం పూర్తయిందని మున్సిపల్ కమిషనర్ తెలుపగా ,టాక్స్ కలెక్షన్ డిమాండ్ సమయానికి నోటీసులు జారీ చేస్తున్నారా లేదా అని అడిగి టాక్స్ కలెక్షన్ స్పీడ్ అప్ చేయాలని కమిషనర్ ను ఆదేశించారు. వార్డ్ ఆఫీసర్ లు ప్రతిరోజు ఎంత టాక్స్ కలెక్షన్ చేస్తున్నరని కలక్షన్ చేసిన డబ్బును బ్యాంకులో జమ చేస్తున్నారా లేదా అని తెలుసుకొని ఎప్పటికపుడు బ్యాంకులో జమ చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ మున్సిపాలిటీలో ఉందా లేదా అని తెలుసుకున్నారు. ఇంటింటికి తిరిగి తడి, పొడి చెత్త వేరు చేసి సేకరిస్తున్నారా లేదా అని అడిగి ప్రజలకు తడి పొడి చెత్త వేరు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. మున్సిపాలిటీలో నర్సరీలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఉన్నాయా లేదా అని తెలుసుకొని నర్సరీ టార్గెట్ ఎంత అని అడిగి తెలుసుకున్నారు. టి యు ఎఫ్ ఐ డి సి పనులకు సంబంధించి పనులు ఎలా జరుగుతున్నాయ, పార్క్ పనులు పూర్తి అయిందా అని తెల్సుకుని పనులు పెండింగ్ లో ఉన్నాయి అని తెలుపగా ఎస్ఈ పబ్లిక్ హెల్త్ తో ఫోన్లో మాట్లాడి వెంటనే రీటెండర్ చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.హెచ్ఎండీఏ సంబంధించిన లె ఔట్స్ రిజిస్ట్రేషన్ మెయింటైన్ చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేసిన్నారు. మున్సిపాలిటి పరిధిలో పబ్లిక్ టాయిలెట్స్ ఉన్నాయా లేవని అది తెలుసుకోవడం జరిగింది. మున్సిపాలిటీలో గ్రీన్ బడ్జెట్ సరిపోను ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉండకుండా ఎల్ఆర్ఎస్ అప్లికేషన్స్ , బిల్డింగ్ పర్మిషన్స్ త్వరగా పూర్తి చేయాలనీ కమిషనర్ ను ఆదేశించారు.ప్రతి రోజు ఉదయం వార్డులలో శానిటేషన్ తప్పకుండా చేయాలనీ, వార్డులన్ని పరిశుభ్రంగా ఉంచాలని ,సిబ్బంది అందరు కూడా వార్డు లలో ఉండే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి, ఇన్చార్జి తహసిల్దార్ నాగేశ్వరరావు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పార్టీ మార్పుపై ప్రచారాలు అవాస్తవం

## పిఏసిఎస్ చైర్మన్ హరిప్రసాద్

### సీనియర్ నాయకులు కిషోర్ రెడ్డి

*తొర్రూరు,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త*




పార్టీ మార్పుపై వస్తున్న ప్రచారాలు అవాస్తవమని ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని డిసిసిబి డైరెక్టర్,తొర్రూరు పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డిలు అన్నారు.గురువరాం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ సార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమపై పార్టీ మారుతున్నట్లు వచ్చిన వార్తలు వాస్తవం కాదని,దానిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మా కుటుంబంలో శుభకార్యాలు,సొంత పనులు ఉండడంవల్ల పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేదని,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఝాన్సీరెడ్డి లను కొన్ని రోజులు కలవకపోవడంతో కొంతమంది తమపై దుష్ప్రచారాలు చేశారని అన్నారు.తాము కాంప్రగస్ పార్టీకి వ్యతిరేకం కాదని ఎమెమ్లష్య యశస్విని రెడ్డి,నియోజవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి,సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తామన్నారు.మాజీ మంత్రి దయాకర్ రావు ఓ పెళ్లి ఫంక్షన్ లో కలిసి మాట్లాడితే పార్టీ మారుతున్నట్లు ప్రచారాలు చేశారని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 6 ఎంపీపీ,6 జెడ్పిటిసి,సర్పంచ్,ఎంపీటీసీలను గెలిపించుకుంటామన్నారు.ఇప్పటికైనా తమపై దుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యానాయక్,మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,పెదగాని సోమయ్య,ఎర్రబెల్లి రాఘవరావు,చాపల బాపురెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ కంచర్ల వెంకటాచారి,నాయకులు గంజి దేవేందర్ రెడ్డి,మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగ సురేందర్ రెడ్డి,మెరుగు మల్లేశం గౌడ్,శ్రీనివాస్ చారి,అరవింద్,వెంకన్న యాదవ్,శంకర్,మహేష్ యాద వ్,వెంకట్‌రెడ్డి,భాస్కర్ రెడ్డి,చిదిరాల రవి,హేమంత్ నాయక్,ఆకుల రవి,మాలోత్ శంకర్,మల్లారెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ డ్రైవర్,ఓనర్‌పై కేసు నమోదు

*నెల్లికుదురు,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

మండల కేంద్రం శివారు ఆకేరువాగులో నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని ట్రాక్టర్ డ్రైవర్‌తోపాటు ఓనర్‌పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు.గురువారం విలేకరులతో ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా కాలనీ వీదిగుండా ఆకేరువాగు నుండి ఇసును తీసుకుని వస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని పరిశీలించిన ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న క్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ గునిగంటి ఉమేష్‌తోపాటు ఓనర్ కర్నే సాయిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# భరత్‌చందర్‌రెడ్డికి ఎమ్మెల్యే కోటాలోఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

*నెల్లికుదురు,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

శతాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీకి నమ్మిన విదేయులు జెన్నారెడ్డి కుటుంబానికి చెందిన,మహబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ తెలిపారు.గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ నాయకులకు,కార్యకర్తలకు అండగా ఉండి,ఇటీవల ప్రభుత్వం అధికారంలోకి రావడానికి జిల్లాలోని 4గురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించుకున్న చరిత్ర కలిగిన చరిత్రకారుడు భరత్‌చందర్‌రెడ్డి అన్నారు.భరత్‌చందర్‌రెడ్డి సేవలను అదిష్టానం గుర్తించి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



# యాదగిరీషుని బ్రహ్మోత్సవాలకు రండి

### -రాష్ట్ర గవర్నర్‌కు ఆహ్వానపత్రం అందజేసిన దేవస్థాన ఈవో

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో మార్చి 1వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే శ్రీస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరవ్వండి అంటూ దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కోరారు. ఈ మేరకు రాజ్‌భవన్ నందు గురువారం గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు, వేదపండితులు గవర్నర్‌ను శాలువాతో సన్మానించి వేదాశీర్వచనం అందజేశారు. ఈవో ఏ.భాస్కరరావు శ్రీస్వామి వారి మహాప్రసాదం, పట్టువస్త్రాలను సమర్పించారు.

# బహుజన వాదం గెలవబోతోంది

*తొర్రూరు,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త*

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిల్లో బహుజనవాదం గెలవబోతుందని ఎమెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ కు మద్దతుగా ఎస్‌టీయూ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసారు.శిబిరాన్ని ఎమ్మెల్సీ అభ్యర్థి పూఏల రవీందర్ సందర్శించి ఎన్నికల సరళిపై నాయకులతో చర్చించారు.ఈ సందర్భంగా పూల రవీందర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మూడు జిల్లాల బీసీ ఉపాధ్యాయులు ఐక్యత చాటారని,ఉపాధ్యాయులను ప్రలోభాలకు గురి చేసేందరుకు పలువురు అభ్యర్థులు యత్నించారని,వారికి ఓటుతో బుద్ధి చెప్పారని తెలిపారు.ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించేలా మండలిలో ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలంటే తాను గెలవాలని ఉపాధ్యాయులు విశ్వసించారన్నారు.తీను గెలిస్తే ఉపాధ్యాయులు,వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల వాణజని కౌన్సిల్‌లో బలంగా వినిపించగలనని,పోరాడగలనని పేర్కొన్నారు.సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విదానాన్ని అమలు చేసేందుకు,నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరుకి కృషి చేస్తానని తెలిపారు.ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానిఇ కృషి చేశానని,కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు 6 నెలల మెటర్నిటీ లీవ్ కల్పించడంలో,మహిళా ఉపాధ్యాయులకు 60 రోజుల చైల్డ్‌కేర్ సెలవులు ఇప్పించడంలో,ఉపాధ్యాయులకు బదిలీలు,పదోన్నతుల షెడ్యూల్ తీసురావడంలో,పదవి విరమణ వయోపరిమితి పెంచడంలో తన పాత్ర ఉందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ టీ యూ జిల్లా అధ్యక్షుడు సుధాకరా చారి,నాయకులు గుంటుక యాకయ్య,గుంటుక శ్రీనివాస్,యాకూబ్ రెడ్డి,చంద్రప్రకాష్,హరికృష్ణ చారి,జాక్టో,ఉపాధ్యాయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బిజి టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రభుత్వమే బాధ్యత వహించాలి



మునుగోడు,27ఫిబ్రవరి,ప్రభాతవార్త:

ఎస్ఎల్‌బిజి టన్నెల్‌లో జరిగిన ప్రమాదానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు.గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవన్‌లో ఏర్పాటు చేసిన మండల రైతుసంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగి ఐదు రోజులు గడుస్తున్నా టన్నల్‌లో కార్మికులు,ఇంజనీరింగ్ అధికారుల ఆచూకీ లభ్యం కాకపోవడం చాలా బాధాకరమని అన్నారు.గత ప్రభుత్వాల కారణం గానే ప్రమాదానికి కారణమని మండిపడ్డారు.ప్రభుత్వ అధికారులు,మంత్రులు టన్నెల్ వద్దనే ఉండి రక్షించే ప్రయత్నం చేయాలన్నారు.నాణ్యత లోపం కారణంగానే ఈ సంఘటనకు దారితీసిందని అన్నారు.జరిగిన సంఘటలను చూపి ప్రాజెక్టులను నిలిపివేసే కుట్రలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యిందని మండిపడ్డారు.అర్హులైన ప్రతి రైతుకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ ,పెండింగ్‌లో ఉన్న రైతుభరోసా రైతులందరికీ చెలించాలని డిమాండ్ చేశారు.విడతలవారిగా చెల్లించడంతో రైతులు ఆంధోళన చెందుతున్నారని అన్నారు.మిర్చి రైతును ఆదుకునేందుకు ప్రభుత్వం మద్దతు ధరను అందిస్తూ లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆంధోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జల్లా కమిటీ సభ్యులు సాగర్ల మల్లేష్,మండల కార్యదర్శి వేముల లింగస్వామి,మిర్యాల భరత్,వరికుప్పల ముత్యాలు,మండల సీనియర్ నాయకులు యాట యాయయ్య,దొండ వెంకన్న, సిఐటియు మండల సీనియర్ నాయకులు యాసరాని శ్రీను,కట్ట లింగస్వామి,పర్స గొని లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు



మర్రిగూడ,27ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మర్రిగూడ మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి.ఉదయంనుండి సాయంత్రం వరకు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఒకరు గైర్హాజరుకాగా,98.50 శాతం ఓట్లు నమోదు అయ్యాయి.మొత్తం మండలంలో 67 ఓట్లు ఉండగా, అందులో పురుషులు36,స్త్రీలు 30మంది ఉపాధ్యాయులు మొత్తం 66మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఖమ్మం,వరంగల్,నల్లగొండ నియోజకవర్గాల ఎమ్మెల్సీ అభ్యర్థులు 19మంది పోటీలో ఉండగా,ఆయా అనుబంధ సంఘాల నాయకులనుండి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.కాగా ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటలలోపు ఈ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.

**మునుగోడు నియోజకవర్గంలో మండలాలవారిగా నమోదైన పోలింగ్ శాతం:**

గట్టుప్పల్ మండలంలో 21మంది ఓటర్లు ఉండగా,13మంది పురుషులు,8మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**చండూరు ఆర్డీవో శ్రీదేవి సందర్శన:**

ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిస్తున్న తరుణంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి పోలింగ్ కేంద్రాన్ని మద్యాహ్నం సందర్శించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు జాగ్రత్తలు నిర్వహించుకోవాలని ఆమె సంబందిత అధికారులకు సూచించారు.ఎన్నికల నియమావళిలో భాగంగా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల పర్యవేక్షణ అధికారి,మర్రిగూడ తహసీల్దార్ బి.శ్రీనివాసులు,పోలింగ్ అధికారి సుధాకర్,ఎపివోలు నవీన్,సునీల్,వహీద్ పాల్గొన్నారు.మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# తెలంగాణలో మా ముగ్గురు అభ్యర్థుల గెలుపు ఖాయం

...బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి



**మర్రిగూడ,27ఫిబ్రవరి,ప్రభాతవార్త:** తెలంగాణలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీకి చెందిన అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి ధీమీ వ్యక్తం చేశారు.గురువారం ఆయన మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.అంతకు ముందుగా తమ పార్టీ కార్యకర్తలు,నాయకులతో అభ్యర్థి గెలుపు విషయంపై పలు విధాలుగా చర్చలు జరిపారు.విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో గెలుపొందిన ఎమ్మెల్సీలు ప్రజలకు ,ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో నీరుగార్చారని,ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ రిటైర్ అయిన ఉద్యోగుల పట్ల పిఆర్‌సి,317 జివో రిటైర్డ్ ఉపాద్యాయుల భవిష్యత్తు కార్యాచరణ మర్చిపోయారని ఆయన గుర్తు చేశారు.శాసన మండలిలో ఉపాధ్యా యులకు చెందాల్సిన ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో నిర్వీర్యం చేశారని అన్నారు.అయితే ఎన్నికల్లో తమ అభ్యర్థి టిపిఎస్ సంఘానికి చెందిన పులి సర్వోత్తంరెడ్డి కేంద్రప్రభుత్వ విధానాలను అవలంభిస్తూ మండలంలో చర్చించి ఉపాధ్యాయులకు న్యాయం చేకూర్చేవిదంగా అభ్యర్థి పోటీ చేసి అధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కస్తూరిబా పాఠశాల ఉద్యోగస్తులు ఇప్పటికీ చాలీచాలని జీతభత్యాలతో తమ బ్రతుకును ఏడుస్తూ కనిపిస్తున్నారిన అన్నారు.ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో ఇరుక్కుపోయిన 8మంది కార్మికుల ఆచూకీని గుర్తు పట్టకపోవడం రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వానికి నిదర్శనమని ఆయన ఎద్దేవా చేశారు.ఆ కార్మికుల కుటుంబాల దీనావస్థ ఈ జిల్లా ఇద్దరు మంత్రులు బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో భాగంగా మంత్రులు అందినంత దోచుకోవడమే తలుచుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర రాష్ట్రానికి అభివృద్ధి విషయంలో సరైన సమయంలో అందుబాటులో లేకపోవడమే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి హీనతకు గురికావాల్సి వస్తుందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర బాధ్యులు పొనుగోటి రవీందర్‌రావు,తపస్ మర్రిగూడ మండల అధ్యక్షులు మట్టపల్లి శ్రీరమణ,ప్రధాన కార్యదర్శి బండారి శ్రీశైలం,సంఘ బాధ్యులు తుమ్మలపల్లి దామోదర్‌రెడ్డి, జెల్లా మధు,బండ మారయ్య, కె.శ్రీనివాస్‌రెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు పిట్టల శ్రీనివాస్,శ్రీనివాస్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్



**నాంపల్లి,27ఫిబ్రవరి,ప్రభాతవార్త:** ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో గురువారం ప్రశాంతంగా ముగిసాయి.33 మంది ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు.నాంపల్లిలో 100శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.ఈ పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీవో శ్రీదేవి పరిశీలించారు.




# ప్రశాంతంగా ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పోలింగ్

చండూరు,27ఫిబ్రవరి,ప్రభాతవార్త:



చండూరు మండల కేంద్రంలోగల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలవద్ద 177 పోలింగ్ బూత్‌లో నిర్వహించిన నల్లగొండ,వరంగల్,ఖమ్మం ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి.మొత్తం ఓటర్లు 68 మంది ఉండగా,అందులో 47మంది పురుషులు,20 మంది మహిళా ఉపాద్యారాళ్లతో మొత్తం 67 మంది ఉపాద్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.దీంతో వందశాతం నమోదు అయినట్లు అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు సిఐ ఎ.వెంకటయ్య, ఎస్ఐ ఎన్.వెంకన్నగౌడ్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ పోలింగ్‌లో అంగన్వాడీ టీచర్లు, రెవెన్యూ సిబ్బంది,పోలీసులు,తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

మర్రిగూడ,27ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మర్రిగూడ మండల కేంద్రంలో కొనసాగుతున్న శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం పురోహితులు ఎల్‌వి శర్మ, సాయినాథ్ ఆధ్వర్యంలో రుద్రహోమం నిర్వహించారు.అనంతరం చెరుకు శ్రీరామ్ గౌడ్ దంపతులు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

# శివరామ క్షేత్ర ఆలయంలో అన్నదాన కార్యక్రమం

మునుగోడు,27ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని శ్రీ శివరామక్షేత్ర ఆలయంలో భక్తులకు కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల నాయకులు ముచ్చపోతుల శ్రీను గీతామ్మ దంపతులు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. అన్ని దానాల్లో కెల్ల అన్నదానం అత్యంత పవిత్రమైనదని ,మహాశివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు అన్నదా కార్యక్రమంలో ఏర్పాటు చేయడం గణనీయంగా మారిందని ప్రాచీన శివాలయ కమిటీ చైర్మన్ పాల్వాయి చెన్నారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా శ్రీను గీతామ్మ దంపతులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు,పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు,మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,మాజీ కోఆప్షన్ సభ్యులు పాలకూరి నర్సింహ,గరుడ యువజన సంఘం అధ్యక్షులు బడుగు శివ,ముచ్చపోతుల వైష్ణవ్ ప్రసాద్,చింతపల్లి శివ,మున్నూరు సాయి ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా బొడ్డుపల్లి జానకమ్మ

### కాంగ్రెస్ పార్టీ బలోపేతం లక్ష్యంగా పనిచేస్తా
### జానకమ్మకు పలువురి అభినందనలు



**కట్టంగూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి జానకమ్మను జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా నియమిస్తూ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా బొడ్డుపల్లి జానకమ్మ గతంలో కూడా జిల్లా మహిళా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షు రాలిగా పనిచేశారు. తిరిగి ఆమెను రెండోసారి నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా నియమితులైన బొడ్డుపల్లి జానకమ్మ మాట్లాడుతూ తాను నల్లగొండ జిల్లాలో మహిళా కాంగ్రెస్ పటిష్టతకు శక్తివంచన లేకుండా లేకుండా కృషి చేస్తానని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి గడపగడపకు తిరిగి వివరిస్తామన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఉన్న అర్హులైన వారికి దక్కేలా చూస్తానని తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా పనిచేస్తానని ఈ సందర్భంగా జానకమ్మ వివరించారు. తన నియామకానికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గారికి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ గారికి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు గారికి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగోని మాధవి గారికి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య గారికి, టిపిసిసి డెలిగేట్, కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ యాదవ్ గారికి, మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి గారికి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్ గారికి, మాజీ ఎంపీపీ రెడ్డిపెల్లి వెంకటమ్మ సాగర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా బొడ్డుపల్లి జానకమ్మ భర్త బొడ్డుపల్లి సైదులు కట్టంగూరు మండల ఓబీసీ సెల్ అధ్యక్షులుగా పనిచేస్తున్నారు.

**పలువురి నేతలు అభినందనలు....**

జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా నియమితులైన బొడ్డుపల్లి జానకమ్మను పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభినందనలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు.

# కమనీయం..కడురమణీయం... గరళకంఠుని కళ్యాణం





### మహాశిరాత్రి ఉత్సవాలలో భాగంగా
### స్వామి వారి కళ్యాణోత్సం
### లింగోద్భవ అభిషేకములు

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 27** పరమేశ్వరుని అగ్నిస్థంభ రూపంలో అవతరించిన పరమపవిత్రమైన మహా శివరాత్రి పర్వదినంను శివభక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించారు. తెల్లవారుఝామునుండే శివాలయాల్లో బారులు తీరి స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాలలో భాంగా అన్ని శివాలయాలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వెనుకగల శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్, ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారు ఝామునుండే స్వామి వారి పంచా మృతాభి షేకములు, పూజార్చనలు నిర్వహించారు. కార్యక్రమాలలో భాగంగా గరళకంఠుని దివ్య కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయం వెలుపల గల కళ్యాణవేదికను అందంగా అలంకరించి స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి పెళ్ళిపందిరిలో వేంచేయింపచేసి అర్చకులు ఒక్కొక్క కళ్యాణ ఘట్టాన్ని భక్తులకు వివరిస్తూ వేదమంత్రోచ్ఛరణమధ్య శైవాగమ శాస్త్ర ప్రకారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన భక్తులు స్వామి వారి కళ్యాణోత్సవంలో దంపతులుగా పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ మంగమ్మ దంపతులు పట్టు వస్త్రాలను ముత్యాల తలంబ్రాలను అందజేశారు. మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వ హించేందుకు ఆర్థిక హార్థిక సమాయ సహకారాలను అందించిన దాతలకు భక్తులకు ఆలయ చైర్మన్, కమిటి సభ్యులు, అర్చకులు కృతజ్ఞతలు తెలియజేసి వారిని ఘనంగా సన్మా నించారు. కార్యక్రమాలలో ధర్మకర్తలు పసునూరి వాసవి దయాకర్, చొల్లేటి శ్రీనివాసాచారి, గర్దాసు వెంకన్న, జెరిపోతుల పద్మ, సుజాత, రమాదేవి, తెలుసూరి నర్సమ్మ, మాజి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, యాద వెంకన్న సునిత, స్థానికులు జెరిపోతుల భరత్, పసునూరి పాండురంగయ్య, చల్లమల్ల దశరథ, బండారు శ్రీనివాసులు, పసునూరి చంద్రశేఖర్, రఘు, గంపనాగ భూషణం, వేముల లక్ష్మి, గ్రామస్థులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణోత్సవాన్ని వీక్షించి తరించారు. కళ్యాణోత్సవం అనంతరం మధ్యరాత్రి స్వామి వారి లింగోద్భవ అభిషేకములను ఘనంగా నిర్వహించారు. భక్తుల శివనామస్మరణ, భజనలు, పాటలతో ఆద్యంతం ఆధ్యాత్మికతతో భక్తిపారవశ్యాలతో ఉత్సవాలను నిర్వహించారు.

# ప్రశాంతంగా ముగిసిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు

*కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*



నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా ముగిసాయని ఎన్నికల ఇన్చార్జ్, తహసిల్దార్ ఎండి అన్వర్ హుస్సేన్ తెలిపారు. మండల ఉపాధ్యాయ మొత్తం 84 ఓట్లకు గాను 80 ఓట్లు పోల్ అయ్యాయని తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు, 144 సెక్షన్‌ను అమలు చేశారు. వారి వెంట ఆర్ఐలు శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, పిఓస్, ఎపిఓస్, అదర్ ఏపిఓస్ లు ఉన్నారు.

# నివాళులు అర్పించిన మనోజ్

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 27*



మండలంలోని తొండ్లాయి గ్రామానికి చెందిన చింత పెద్దయ్య అనారోగ్య కారణంగా మరణించారు. ఆయన మృతి పట్ల నకిరేకల్ నియోజకవర్గ యువనాయకులు చిరుమర్తి మనోజ్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పెద్దులు పార్థివ దేహానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో చిరుమర్తి యాదయ్య గారు చింత ప్రమీల, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 27*

నల్లగొండ ఖమ్మం వరంగల్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం పోలింగ్ జరిగింది. పోలింగ్‌లో భాగంగా మండల కేంద్రంలోని 170 పోలింగ్ స్టేషన్‌లో పోలింగ్ ప్రకియ ప్రశాంతంగా ముగిసింది. జిల్లా డిఎస్‌పి శివరాంరెడ్డి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లను సమీక్షించారు. మొత్తం 63 ఓట్లకు గాను 59 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారని స్థానిక ఎన్నికల నిర్వహణ అధికారి తెలిపారు. మండల తహశిల్దార్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వారి కళ్యాణోత్సవం

### పాదంగుడి వద్ద ప్రత్యేక పూజలు



**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 27** ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వెళ్ళే మార్గంలో స్వామి వారి అడుగు ఉన్న ఎల్లారెడ్డిగూడెంలో పాదం గుడి వద్ద మహాశివరాత్రి సందర్భంగా గురువారం స్వామి వారి దివ్య కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య స్వామి అమ్మవార్ల కళ్యాణమహోత్సవాన్ని గ్రామ ప్రజలు భక్తి శ్రద్దలతో పాల్గొని స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి పులకించారు. కళ్యాణోత్సవం అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, కొండూరు శంకర్, సాగర్ల సైదులు, పుల్లెంల లింగస్వామి, సూర అశోక్, మల్లికార్జున్, శ్రీనివాస్, మేడి శ్రీను, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎల్లారెడ్డిగూడెం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తర్చుకున్నారు.

# శంభు లింగేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 27*

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని చిన్న నారాయణపురం గ్రామంలోని స్వయంభువు శ్రీ శంభు లింగేశ్వర స్వామి వారి సన్నిధిలో బుధవారం ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు నిర్వహించి స్వామివారికి వెండి నేత్రాలు సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు కొండపాకోనిగూడెం గ్రామానికి చెందిన దాసరి శివరాజు శివరాణి దంపతులు. స్వయంభువుగా వెలసి భక్తుల కోరికలు తీరుస్తున్న శ్రీ ముద్ద శంభులింగేశ్వర స్వామిని దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు కమిటి సభ్యులు కోరారు. ఆలయ అభివృద్ధికి తోడ్పడుతున్న భక్తులను స్వామి వారి కృప కలుగాలని కోరుకున్నారు. స్వామి వారికి వెండి నేత్రాలు సమర్పించిన దాతలకు దేవస్థానం పక్షాన అర్చకులు సత్కరించి అభినందనలు వేదాశీస్సులు అందించారు.



# ప్రశాంతంగా ముగిసిన వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికలు

జిల్లా కలెక్టర్ నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల
రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి





**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 27** గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైన తర్వాత జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల, సెయింట్ అల్ఫాన్సస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. అంతేకాక పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు,పోలింగ్ నమోదు, తదితర విషయాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పరిధిలోకి వచ్చే 12 జిల్లాల పోలింగ్ సరళిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా నియోజకవర్గ పరిధిలోకి వచ్చే అన్ని జిల్లాల పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని సాంకేతికంగా పర్యవేక్షించడం జరిగిందని, సాంకేతికత వల్ల ఇది చాలా సులభం అయిందని తెలిపారు. తనతో పాటు, అదనపు కలెక్టర్ ,ఏ ఆర్ ఓ, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, వారి ఏ ఆర్ ఓ లు ఇతర బృందాలు పూర్తిగా సహకారం అందించి సమన్వయంతో పని చేయడం జరిగిందని తెలిపారు. 12 జిల్లాల పరిధిలో ఎం ఎల్ సి ఎన్నికలు జరగడం తమకు సవాల్ గా ఉన్నప్పటికీ అందరి సహకారంతో ఎన్నికలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల. లెక్కింపు కు సంబంధించి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాల బావివద్ద ఉన్న గోదాములో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ,స్ట్రాంగ్ రూమ్ వద్ద ఎస్కార్ట్ ఏర్పాటు ,బందోబస్తును ఏర్పాటు చేశామని ,మార్చి 3 న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ జరగనుందని ఆమె తెలిపారు.వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా నియోజక వర్గ వ్యాప్తంగా ఉదయం 10 గంటలకు 16.78 ఓట్లు నమోదు కాగా ,మధ్యాహ్నం 12 గంటలకు 48.68 ,2 గంటలకు 76.33 పోలింగ్ ముగిసే 4 గంటల సమయానికి 93.55 ఓట్లు నమోదయ్యాయి. కాగా నల్గొండ జిల్లా వరకు మాత్రమే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను పరిశీలించి నట్లయితే ఉదయం 10 గంటలకు 20.31 ,మధ్యాహ్నం 12 గంటలకు 55.48 ,మధ్యాహ్నం 2:00కు 80.61 శాతం, సాయంత్రం 4 గంటలకు 94.6 ఓట్లు పోలయ్యాయి.అదనపు కలెక్టర్, వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏ ఆర్ ఓ జె. శ్రీనివాస్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

# మహా శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ





*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 27:*

మండలం,రాజవరం గ్రామంలో మహాశివరాత్రి పర్వదిన పురస్కరించుకొని శ్రీ మల్లప్ప స్వామి వారిని దర్శించుకు న్ననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ రాకతో యువకులు ఘనంగా స్వాగతం పలికారు. మొదటగా రాజవరం గ్రామంలో యువకులు నిర్వహించిన దేవుడి ప్రభలను ప్రారభించి,ప్రతేక పూజలు నిర్వహించారు.తదనంతరం మల్లప్ప స్వామి వారిని దర్శించుకుని అభిషేకాలు నిర్వహించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ పరమా శివుని కరుణ కటక్షలతో నాగార్జున సాగర్ నియోజకవర్గ,తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాక్షించారు. దేవాలయ కమిటీ సభ్యులు దేవాలయానికి విచ్చేసిన ఎమ్మెల్సీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్,మాజీ మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు బీవీ రమణ రాజు,తాజా మాజీ సర్పంచ్ పోలేపల్లి రమణ అంజయ్య,బోయ గూడెం తాజా మాజీ సర్పంచ్ నెమలి కృష్ణారెడ్డి,కొత్తపల్లి పిఏసియస్ డైరెక్టర్ దేశ బాలు నాయక్,మాజీ సర్పంచ్ రంగశాయి నాయక్,మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పుల్లం రాజు,గ్రామస్తులు గొల్లపల్లి వెంకట రమణ రాజు,గ్రామ పార్టీ అధ్యక్షులు చుక్క పెద లచ్చయ్య,గ్రామస్తులు చౌడబోయిన శ్రీనివాస్, బండి అంజి,కల్మల చెరువు గురు లింగం,పోలేపల్లి శ్రీనివాస్,యం.సి.కె.ఆర్ యువసేన నాయకులు,గద్దమీ్మది నాగార్జున రవీంద్ర చారి ఇసుక మల్లి,మది ధమడుగు మహేష్ లింగాల శంకర్,గ్రామ పెద్దలు,గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక 100శాతం పోలింగ్

**కట్టంగూర్,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం కట్టంగూర్ మండల పరిధిలో ప్రశాంతంగా ముగిసాయి. ఎన్నికలో 100 శాతం పోలింగ్ నమోదు అయినట్టు పిఓ రాంబాబు తెలిపారు. పటిష్ట పోలీస్ బందోబస్త్ నడుమ ఎన్నికల ప్రక్రియ జరిగింది. మండల పరిధిలో 68 ఓటర్లు ఉన్నారు.సాయంత్రం 4గంటల వరకు జరిగిన ఓటింగ్ లో మొత్తం 68 మంది తమ ఓటువేశారు. ఓటింగ్ ప్రక్రియ ముగిసిన వెంటనే పోలీస్ భద్రత నడుమ బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ డిఆర్సీ కేంద్రానికి తరలించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల పర్యవేక్షణను శాలిగౌరారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండల్ రెడ్డి, కట్టంగూర్ సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్ పరిశీలించారు.

## డిండిలో ప్రశాంతంగా ఉపాధ్యాయ పోలింగ్

**డిండి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**




డిండి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ పోలింగ్ ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. ఎన్నిక కొరకు పోలింగ్ బూత్ ను డిండి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా మొత్తం 52 ఓట్ల గాను 52 ఓట్లు పోలై నూరు శాతం ఓట్లు నమోదు అయింది. పోలింగ్ సరళిని ఆర్డిఓ రమణారెడ్డి, తాసిల్దార్ అంబటి ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా పరిశీలించారు.

నల్లగొండ వార్త

## ఎన్ . జి కళాశాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

*నల్గొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 27*



జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు. నల్లగొండ పట్టణ కేంద్రంలోని యన్.జి కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు.. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ఠ బందోబస్తు నిర్వహించి ఓటింగ్ సరళని తెలుసుకున్నారు ఈ కార్య క్రమంలో జిల్లా డిఎస్పి శివరాం రెడ్డి టూ టౌన్ సిఐ రాఘవరావు టూ టౌన్ ఎస్ఐ నాగరాజు రూరల్ ఎస్సై సైదా బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



**దేవరకొండ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గురువారం దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. పోలింగ్ ముగిసే సమయానికి నియోజకవర్గ వ్యాప్తంగా 93.70 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. నియోజకవర్గంలో దేవరకొండలో 221కి 207, కొండమల్లేపల్లి 84కి 80, పీఏ పల్లి 35కి 32, డిండి 55కి 52, చందంపేట 24కి 16, నేరేడు గోమ్ము 12కి 12, చింతపల్లి 87కి 86, గుర్రంపోడు 26కి 25, గుడిపల్లి 12కి 11, మొత్తం ఓటర్లు 556కి గాను 521 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 323 మంది పురుషులు, 198 మంది మహిళ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అధికారులు తెలిపారు. వివిధ మండలాలలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలను దేవరకొండ ఆర్డీవో ఆయా మండలాల తహసిల్దార్లు పర్యవేక్షించారు.

## పెద్దులుకు ఘననివాళులు

*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 27*

మండలంలోని తొండల్‌వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి చింత దేవకమ్మ భర్త చింత పెద్దలు అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ సంతాపం వ్యక్తం చేశారు.పెద్దులు మృతదేహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో స్థానిక నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి అళిమేళ్ మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

*బీబీనగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని రహీంఖాన్ గూడ ( అన్నవరం) గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నేటి నుండి మూడు రో జులపాటు జరిగే బ్రహ్మోత్సవాలకు గాను అన్ని ఏరా ్పట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. నేటి ఉదయం ఆలయంలో అంకురార్పణం సాయంత్రం 6 గంటలకు పద్మావతి అళిమేళ్ మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం దాతల సహకారంతో నిర్వహించనున్నారు. సాయంత్రం హనుమంత సేవ నిర్వహించినారు. మార్చి 1వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు నవ కలశ స్వాపనముతో స్వామివారికి నిజాభిషేకం, సాయంత్రం 8 గంటలకు స్వామివారి గరుడ సేవ రాత్రి రెండు గంటలకు రథబలి అనంతరం స్వామి వారి దివ్య విమాన రథోత్సవం పురవీధుల గుండా భక్తుల మొక్కుబడి సేవలు అందుకున్నారు. మార్చి 2 తేదీ 10 గంటలకు పూర్ణాహుతి సాయంత్రం 6 గంటలకు చక్రవరి సేవ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవస్థాన కమిటీ చైర్మన్ పంజాల విజయ్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ మంచాల రవికుమార్ ఉప సర్పంచ్ రాపాక జంగయ్య యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గన్నెబోయిన సత్యనారాయణ గౌడ్, పంజాల రామారావు గౌడ్, ధరావత్ రత్తుసింగ్, మక్తాల శ్రీశైలం గౌడ్, గడ్డం రవి, ఆల్వాల కాటమయ్య గౌడ్, ఎలిమినేటి శంకర్ రెడ్డి, మంచాల రాజేశ్వర్, ప్రధాన అర్చకులు నడివాడ వెంకట నరసింహ్మ చార్యులు, డాక్టర్ అంది రాజేందర్ తదితరులు ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

*ప్రభాతవార్త, నడిగూడెం( సూర్యాపేట)*



సూర్యాపేట జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ముగియగానే బ్యాలెట్ బాక్సులను నల్లగొండలోని రిసెప్షన్ సెంటర్కు తరలించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య బ్యాలెట్ బాక్సులను తరలించారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయించారు. జిల్లాలోని 23 పోలింగ్ కేంద్రాల వద్ద ఆంక్షలు విధించారు. 200 మీటర్ల పరిధి వరకు ఎవరిని పోలింగ్ కేంద్రాల వద్దకు రానివ్వలేదు. జిల్లాలో 2,664 మంది ఓటర్లు ఉండగా 2530 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 94.97 పోలింగ్ నమోదయింది. జిల్లాలోని 23 మండలాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణలో పోలింగ్ జరిగింది. ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పించారు. ప్రశాంతంగా పోలింగ్ జరిగినట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు.

# పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

## యాదాద్రి జిల్లాలో 96.54 శాతం పోలింగ్

*భువనగిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*



వరంగల్ ,ఖమ్మం నల్గొండ జిల్లాల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం జరిగిన ఎన్నికల పోలింగ్ యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. యాదాద్రి జిల్లాలో 984 మంది ఓటు హక్కు వినియోగించుకోవలసి ఉండగా 950 మంది ఓటు హక్కును వినియోగించుకోవడంతో జిల్లాలో 96.54 శాతం పోలింగ్ జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం .హనుమంతరావు తెలిపారు. భువనగిరి మండలంలో 209 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా అందులో 135 మంది పురుషులు, 69 మంది మహిళా ల తో కలిపి మొత్తం 204 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు .బీబీనగర్ మండలంలో 26 మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా అందులో 12 మంది పురుషులు, 13 మంది స్త్రీలు మొత్తం 25 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే బొమ్మలరామారం మండలంలో ఆరుగురు ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవలసి ఉండగా అందులో ముగ్గురు పురుషులు, ముగ్గురు స్త్రీలు మొత్తం ఆరుగురు ఓటు హక్కును వినియోగించుకున్నారు .అదే తుర్కపల్లి మండలంలో 13 మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా అందులో పదిమంది పదిమంది పురుషులు,, ఇద్దరు మహిళలు మొత్తం 12 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు .చౌటుప్పల్ మండలంలో106 మంది ఓటు హక్కు వినియోగించుకోవలసి ఉండగా అందులో 56 మంది పురుషుడు, 47 మంది స్త్రీలు మొత్తం 103 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోచంపల్లి మండలంలో 48 మంది ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా అందులో 29 మంది పురుషులు ,17 మంది స్త్రీలు మొత్తం 46 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. నారాయణపురం మండలంలో 50 మంది ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా అందులో 35 మంది పురుషులు, 14 మంది స్త్రీలు మొత్తం 49 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.రామన్నపేట మండలంలో 59 మంది ఓటు హక్కు వినియోగించుకోవలసి ఉండగా అందులో 35 మంది పురుషులు, 22 మంది స్త్రీలు మొత్తం 57 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వలిగొండ మండలంలో 79 మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా అందులో 57 మంది పురుషులు, 18 మంది స్త్రీలు మొత్తం 75 మంది చొప్పున ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంచనీయ మైన సంఘటనలు జరగకుండా పోలీస్అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్ల మ ధ్యపర్యవేక్షణ కొనసాగించారు.

# అమాయకపు వయసు

పచ్చ పచ్చనీ చెట్లల్లో ఏమున్నది ఓ అమ్మ
పచ్చ పచ్చనీ చెట్లల్లో ఏమున్నది ఓ అమ్మ
పచ్చాని చెట్లల్లో ఏమున్నది ఓ అమ్మ ?
పచ్చ పచ్చనీ చెట్లల్లో జీవమున్నది రా చిన్న
పచ్చాని చెట్లే మన జీవనాధారము రా కన్నా
పొద్దు పొడిచే సూర్యకాంతిలో ఏమున్నది ఓ అమ్మ
పొద్దు గ్రుంకే సూర్యకాంతి లో ఏమున్నది ఓ అమ్మ ?
పొద్దు పొడిచే సూర్యకాంతిలో మరి పొద్దు గ్రుంకే సూర్యకాంతిలో
శక్తి ఉన్నది రా చిన్న అది బొక్కల బలమునకు హేతువురా కన్నా.
రంగు లేని నీళ్ళల్లో ఏమున్నది ఓ అమ్మ
రుచిలేని నీళ్ళనే ఎందుకు త్రాగాలోయమ్మా ?
రంగులేనినీళ్లరాస్వచ్ఛమైనవీరుచిలేని నీళ్లరా మనకారోగ్యాన్నందించేవి

.గాలి లోనా దుమ్మున్నా పీల్చుకుంటున్నం ఏందమ్మా ఈ గాలి పీల్చుకుంటే ఏమైద్దమ్మా చెప్పమ్మా? గాలిలోనా ఏమున్నా మనకు ఆక్సిజన్ అవసరం రా చిన్నాగాలి పీల్చుకుంటే మన ఊపిరి ఆగిపోతుందిర కన్నా.గాలి, నీరు, ఆహారం మన ప్రాథమిక అవసరాలు ర చిన్న ఇవి లేకుంటే మన బ్రతుకే శూన్యం రా కన్నా.

రచన: బి. నాగలక్ష్మి,
టి.జి.టి, తెలుగు, ఆదర్శ పాఠశాల, అనాజీపురం,
సూర్యాపేట జిల్లా.
9490193596

# పాలక ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే ఎస్ఎల్‌బిసి టన్నెల నిర్మాణం జాప్యం

## -మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

పాలక ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లనే ఎస్ఎల్‌బిసి టన్నెల్ నిర్మాణంలో తీవ్ర జాప్యం జరిగిందని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. గురువారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ప్రజలకు సురక్షిత తాగునీరుఅందించి ఫ్లోరైడ్ భూతం నుండి విముక్తి కలిగించడంతో పాటు 4.30లక్షల ఆయకట్టు సాగులోకి తెచ్చేందుకు 2004లో ప్రాజెక్టు నిర్మాణానికిప్రతిపాదనలు చేయడం జరిగిందన్నారు. సుమారు 2వేల కోట్ల వ్యయంతో 6 ఏండ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు సరిపడా నిధులుఇవ్వక 20 ఏళ్లు దాటినా నేటికి పూర్తి కాలేదన్నారు. దీంతో నల్లగొండ జిల్లాలోని సుమారు 550 గ్రామాలకు సురక్షిత తాగు, సాగునీరు అందకపోగా లిఫ్టులకు విద్యుత్ బిల్లుల బారంతో పాటు 8మంది కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టాల్సి వచ్చిందని అవేదనవ్యక్తం చేశారు. పదేండ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణంలో చిత్తశుద్ది వహించకపోగా అప్పటి సిఎం వ్యంగ్యంగా మాట్లాడినట్లుపేర్కొన్నారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి ప్రాజెక్టు పనులకు నిధులు విడుదల చేయడం సంతోషదాయకమని, అయినప్పటికీ ప్రమాద ఘటన దురదృష్టకరమన్నారు. సొరంగ నిర్మాణ పనులకు వేసవికాలం అనుకూలంగా ఉంటుందని, ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రాజెక్టుపెండింగ్ పనులు పూర్తి చేసి నల్లగొండ జిల్లా ప్రజలకు సాగు తాగునీరు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ సమావేశంలోసిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఒన్‌టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గట్ట గల ఎల్లయ్య సేవలు వెలకట్టలేనివి

*రాజపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

రాజపేట మండలం పాము కుంట గ్రామంలో గట్టగళ్ళ ఎల్లయ్య 20వ వర్ధంతి గురువారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ ఎల్లయ్య పేద ప్రజల కోసం శ్రమించారని ఆయన చేసిన సేవలు కొనియాడారు. భూ పోరాటాలు నిర్వహించి పేదలకు భూమి పంచిన ఘనత ఎల్లయ్యకు దక్కింది అన్నారు. నిరుపేదలకు ఇండ్లు, పింఛన్లు గ్రామంలో పేద ప్రజల సమస్యల కోసం కృషి చేశారన్నారు.ఎల్లయ్య సిపిఐ మండల కార్యదర్శిగా ఉన్నప్పుడు గ్రామంలో సర్పంచ్ పదవి కూడా సిపిఐపార్టీ కైవసం చేసుకున్నదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్నది అన్నారు. ఎల్లయ్య స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పార్టీ జెండాను రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లూరు రాజయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, గొడుగు నరసింహులు, కుటుంబ సభ్యులు బాబురావు, మాచర్ల నరసయ్య నంద మల్లేశం నంద బిక్షపతి గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

త్రిపురారం. ప్రభాతవార్త:




ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు రూట్ ఆఫీసర్ జంగాల కృష్ణయ్య, త్రిపురారం తహసీల్దార్ గాజుల ప్రమీల తెలిపారు. 186 పో లింగ్ కేంద్రంలో 77 మంది ఓటర్లకు ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4:00 వరకు ముగిసే సమయానికి 75 మంది ఓటర్లు(97.40 ) తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. పటిష్టమైన పోలీస్ బందోబస్తు మధ్య 144 సెక్షన్ అమలు చేస్తూ పోలీసు లు ఎస్ ఐ వై. ప్రసాద్ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టారు.

## ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకై స్థల పరిశీలన

.మాడుగులపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



.మండల కేంద్రం లో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకై జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ల తోపాటు స్థానిక తహసీల్దార్ సురేష్ లతో కలసి స్థలాలను పరిశీలించారు. మండలం ఏర్పాటయింది సమీకృత కార్యాలయ భవనాల సముదాయంసంవత్స రాలు గడుస్తున్నప్పటికి, ముఖ్య విభాగలైన తహసీల్దార్, ఎమ్ పి డీ ఓ, పోలీస్ స్టేషన్ , పశు వైద్య శాల, వ్యవసాయ కార్యాలయాలు అన్ని కుడా అద్దె భవనాలలో అసౌకర్యల నడుమ,విధులు నిర్వర్తించాల్సి ఉండటం ఇబ్బంది గా ఉండటం తో, విలైనంత త్వరగా మండల కేంద్రంలో, ప్రభుత్వ భవనాల నిర్మాణానికి, గురువారం నాడు మంత్రి ఆదేశాలతో, స్థల పరిశీలన చేసినట్లు స్థానిక తహసీల్దార్ తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల లో పోలింగ్ బూత్ నెంబర్ 190 లో,జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ సరళిని పరిశీలించారు. కార్యక్రమం లో ఆర్ అండ్ బి అధికారులు, రెవెన్యూ అధికారులు , స్థానిక ఎస్ ఐ, పంచాయతీ కార్యదర్శి ఖాసీం తదితరులున్నారు.

## తెలంగాణ కాంగ్రేస్ ప్రచార కమిటీ సభ్యులుగా మల్లేష్ యాదవ్

మోటకొండూర్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

తెలంగాణా రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు గా మండల కేంద్రానికి చెందిన సిరబోయిన మల్లేష్ యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కిగౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు కాంగ్రేస్ పార్టీలో వివిద హోదాలలో పని చేసినందున పార్టీ హైకమాండ్ సిపారసు మేరకు తెలంగాణా రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు గా నియమించినట్లు మల్లేష్ యాదవ్ తెలిపారు.నా సేనలను గుర్తించి నాకు తెలంగాణా కాంగ్రేస్ పార్టీ ప్రచార కమిటీని సభ్యులుగా నియమించి మధుయాష్కిగౌడ్ కు మరియు జిల్లా లో ఎం పిలకు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలను తెలియజేస్తూ నాపై నమ్మకం ఉంచి ప్రచార కమిటీ సభ్యులు గా ఎంపిక చేసినందున పార్టీ నియమాలను తూచ తప్పకుండా పాటిస్తూ పార్టీ అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు.



## బండారి ప్రసాద్ ను ఘనంగా సన్మానం

.ఆలేరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఆలేరు మండలం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ 20032004 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులు బండారి ప్రసాద్ 2011 కానిస్టేబుల్ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ వృత్తికి పరిపూర్ణ న్యాయం చేస్తూ , సామాజిక సేవ కార్యక్రమాలు క్రియాశీలంబ చేస్తూ, మా బ్యాచ్ తరపున వర్షం వ్యక్తం చేస్తూ ఆలేరు మండలం కేంద్రం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో మైదం భాస్కర్,కుంతావత్ కమలాకర్, జుకంటి సంపత్,గంగాధరి పరమేష్, పడకంటి చంద్రశేఖర్, కొండా పరమేష్, అంకిరెడ్డి కృష్ణ, మొరిగాడి సిద్దులు, గణగాని శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

ఆలేరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఆలేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో గురువారం ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఆలేరు మండల మండలంలో 129 పోలింగ్ బూత్ లో 97 మంది ఓటర్లకు గాను 93 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్ శాతం 95.88 గా నమోదయింది. పదిమంది పురుషుల కు 61 మంది, మహిళలు 36 ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అంజిరెడ్డి, ఆర్ ఐ పూర్ణచందర్, స్వామి, కార్తీక్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మహిళా మృతి

తుర్కపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాత వార్త

విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తుటి సుగుణమ్మ బుధవారం రాత్రి ఇంట్లో నీళ్ల పంపు వద్ద ఉన్న మోటారుకు చెయ్యి తగలడంతో కరెంట్ షాక్ కొట్టింది. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. నిరుపేద కుటుంబానికి చెందిన సుగుణమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

తుర్కపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలోని శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని మాజీ సర్పంచ్ సొక్కుల మోహన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి వేద బ్రాహ్మణులు వేద మంత్రో చరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. .అనంతరం స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు.భక్తులందరికీ తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పురోహితుడు సింహాద్రి, గ్రామస్తులు సుగ్రీవా చారి, గురు శ్రీశైలం,సతీష్, గౌరయ్య, సత్యనారాయణ, గౌరీనాథ్, ఎట్టయ్య, రాజు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు






## మోటకొండూర్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

మోటకొండూర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



వరంగల్ ,ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం మోటకొండూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా ముగి సాయి ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా అదరపు కలెక్టర్ వీరారెడ్డి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు మండలంలో 96.15 శాతం పోలింగ్ నమోదయిందని తాసిల్దార్ నాగదివ్య తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటలకు వరకు పోలింగ్ జరగగా ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు 26 మందిలో 20 మంది పురుషులు కాగా 5 మంది మహిళా టీచర్లు తమ ఓటును వినియోగించుకున్నట్లు చెప్పారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

తుర్కపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. తుర్కపల్లి మండల మండలంలో 127 పోలింగ్ బూత్ లో 13 మంది ఓటర్లకు గాను 12 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్ శాతం 92.31 గా నమోదయింది. పదిమంది పురుషుల కు పది మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముగ్గురు మహిళలకు ఇద్దరు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ నాయక్, ఆర్ ఐ జహంగీర్, సిహెచ్ఓ రాజయ్య , ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు

## నమిలలో సత్యసాయి ఆలయ 48 వ వార్షికోత్సవ వేడుకలు

రాజాపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవా



రాజపేట మండలం నమిల గ్రామంలో సత్యసాయి ఆలయ 48వ, వార్షికోత్స వ వేడుకలు గురువారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు భజనలు జరిగాయి. ఓంకార సుప్రభాతంతో కార్యక్రమాలనుకు ప్రారంభించారు. నగర సంకీర్తన ప్రతాకావిష్కరణ, అభిషేకాలు అష్టోత్తర శతనామావళి, భజన మంగళహారతి నారాయణ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**. కళ్యాణ మహోత్సవానికి ఆలయాల్లో పోటెత్తిన భక్తులు**

**హర హర శంభో శంకర నినాదాలతో మార్మోగిన ఆలయాలు**

*నేరేడుచర్ల ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

మహాశివరాత్రి పర్వ దినంసందర్భంగా నేరేడుచర్ల పట్టణము మండలంలోని శివాలయాల్లో గురువారం తెల్లవారుజామున శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వేద మంత్రాల తో సంప్రదాయ సిద్ధంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు, మండలంలోని సోమప్ప దేవాలయంలో ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస శాస్త్రి, వేద పండితులు ఇరువంటి శ్రీపాద శర్మ, సుదర్శనం కిషోర్ , ధర్మవరపు సీతారామారావు, చెన్నూరి శ్రీనివాసరావు, నాగులపాటి రాఘవనేరేడుచర్ల లోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ, దర్శించర్ల గ్రామల్లోని శివాలయంలో ఆలయ పూజారి అన్నం బొట్ల ఫణి కుమార్ శర్మల ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని మేళ తాళాలతో వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా అత్యంత వైభవంగా నిర్వహించారు, భక్తులు వేదమంత్రాలను వీనుల విందుగా వింటూ, మంగళసూత్ర తతంగాన్ని కనులారా వీక్షించి హర హర శంభో శంకర మహాదేవ నినాదాలతో ఆలయాలు మారుమోగాయిఈ కళ్యాణ మహోత్సవానికి వేలాది సంఖ్యలో భక్తులు హాజరు కావడంతో ఆలయ ప్రాంగణము, పరిసర ప్రాంతాలు మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయింది, ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి వివిధ మండలాల నుండి భక్తులుస్థానికులు రావడం ఉపవాసం ఉన్నవారు తదితర భక్తులు పాల్గొనడంతో ఆలయాలన్ని భక్తులతో



కోలాహలంగా కనిపించాయి, కళ్యాణ ఉత్సవానికి ముందు ఆలయాల్లో నిర్వహించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు, తహసిల్దార్ సురగిసైదులు , ఎస్ ఐ రవీందర్ లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించారు, పంచాయతీ రాజ్ పారిశుద్ధ సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ పనులు చేపట్టారు, పెంచికల్ దిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు,భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్లు చిత్తనూరు సత్యనారాయణ రాచకొండ కోటేశ్వరరావులు పర్యవేక్షించారు, స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు వ్యాపారవేత్తలు దాతలు భక్తులు పాల్గొన్నారు

# నియామక పత్రాలు ప్రదర్శిస్తున్న జిల్లా ఆర్యవైశ్య సంఘం సభ్యులు

*నేరేడుచర్ల ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం లో నేరేడుచర్లకు చెందిన 21 మందికి స్థానం లభించింది.జిల్లా ఉపాధ్యక్షులుగా రాచకొండ రామ్మోహన్ రావు, రాచకొండ శ్రీనివాసరావు, పోలా విశ్వనాథం, తడకమళ్ల నరసింహస్వామి, భువనగిరి అంజయ్య, రాచకొండ నాగ మాధవరావు, కందిబండ శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శులు గా ఊటుకూరి నటరాజ్, మాశెట్టి సైదయ్య, నీలా శ్రీనివాస్, గోళ్ల సుధాకర్, యూగా శ్రీనివాసరావు, కొత్తా లక్ష్మణ్, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఉప్పల పుల్లయ్య, గజ్జల కోటేశ్వరరావు, మురారి శెట్టి రమేష్, దామెర సత్యనారాయణ, యాదా ఎల్లయ్య, జూలూరి అశోక్, గెల్లి యోగానందం లను నియమిస్తూ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు.

## జాతీయస్థాయి పోలీస్ కబడ్డీ పోటీలకు ఎంపికైన వంశీ

*నేరేడుచర్ల ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



జాతీయస్థాయి పోలీస్ కబడ్డీ పోటీలకు నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన దారముళ్ళ వంశీ ఎంపికయ్యారు. వంశీ తెలంగాణ స్పెషల్ పోలీస్, 12వ బెటాలియన్,నల్గొండలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కల్లూరు గ్రామ కబడ్డీ క్రీడా వారసత్వాన్ని కొనసాగిస్తూ అచంచలమైన విశ్వాసంతో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోలీస్ కబడ్డీ పోటీలలో వంశీ ప్రతిభతో తెలంగాణ పోలీస్ టీమ్ తరుపున జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనారు. మార్చి 2 నుండి 6 వరకు పంజాబ్ రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి పోలీస్ కబడ్డీ పోటీల్లో వంశీ తెలంగాణ జట్టులో ప్రాతినిధ్యం వహించనున్నారు. వంశీ ఎంపిక పట్ల తల్లిదండ్రులు దారముళ్ళ వెంకటయ్య సైదమ్మ దంపతులు, ఉపాధ్యాయులు, కల్లూరు గ్రామ ప్రజలు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ఉపాధ్యాయులు

*నేరేడుచర్ల ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యా యు నియోజకవర్గానికి గురువారం జరిగిన ఎం ఎల్ సి ఎన్నికల్లో నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో 92.83 శాతం పోలింగ్ నమోదయింది, ఈ పోలింగ్ కేంద్రంలో 95 మందిఓటర్లకు గాను పురుషుల ఓట్లు 67 మహిళా ఓట్లు 28 ఉండగా పురుషుల 63 మహిళలు 25 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు, పోలింగ్ కేంద్రాన్నితహసిల్దార్ సురగి సైదులు పర్యవేక్షించగా ఎస్ ఐ రవీందర్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు నిర్వహించారు

# విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

*గరిడేపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*



మండలంలోని తాళ్ల మల్కాపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా ప్లేట్లు పంపిణీ చేశారు. మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఫౌండేషన్ నిర్వాహకులు మామిడి సౌజన్య లక్ష్మణ్ ల కూతురు మామిడి అశ్రిత జన్మదిన వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లేట్లు పంపిణీ చేసి స్వీట్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవింద నాయక్, వీరస్వామి, రంగయ్య, మండవ వెంకటేశ్వర్ల గౌడ్, నందిపాటి సైదులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## సేవాలాల్ జయంతికి అధికారులకు ఆహ్వానం

*గరిడేపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*



:శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు గరిడేపల్లి మండల అధికారులకు పలువురు ప్రజాప్రతినిధులకు గిరిజన సంఘం నాయకులు ఆహ్వాన పత్రికను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ శుక్రవారం హుజూర్నగర్ లోని టౌన్ హాల్లో జరిగే సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ అధికారులకు ఆహ్వాన పత్రికను అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన హుజూర్నగర్ లో సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేశామని ఈ ఉత్సవాల్లో అందరి భాగస్వామ్యం ఉండే విధంగా అధికారులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులను ఆహ్వానించామని వారందరూ జయంతి ఉత్సవాల్లో భాగస్వాములై విజయవంతం చేయాలని వారు కోరారు. మండల తాసిల్దార్ కవిత, ఎంపీడీవో సరోజ, ఎస్సై చలి కంటి నరేష్, ఏఎస్ఐ రాములు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి తోపాటు పలువురు అధికారులకు ప్రజాప్రతినిధులకు వివిధ పార్టీల నాయకులకు ఆహ్వాన పత్రికను అందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బానోతు వెంకటేశ్వర్ల నాయక్ (వీటి), బానోతు శ్రీనివాస్ నాయక్, బానోతు సైదా నాయక్, వాంకుడోత్ హుస్సేన్ నాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బానోతు జయరాం నాయక్, ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బానోతు శివనాయక్, వాంకుడోత్ గోవింద నాయక్, ఎస్టీసెల్ మండల నాయకులు బానోతు రమేష్, బానోతు భంగ్యా నాయక్, వాంకుడోత్ చంద్రశేఖర్, ఎస్టీ సెల్ నాయకులు గుగులోతు సుధాకర్, బానోతు శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

*గరిడేపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రమైన గరిడేపల్లి లో గురువారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 94 మంది ఓటర్లు ఉండగా 89 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు పురుషులు 60, మహిళలు 29 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 94.68 ఓట్లు నమోదైనట్లు అధికారులు ప్రకటించారు. పోలింగ్ కేంద్రాన్ని, పోలింగ్ సరళిని మండల తహసిల్దార్ కవిత పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శంభు లింగేశ్వర స్వామి కళ్యాణం

*హుజూర్నగర్ రూరల్ , ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*

హుజూర్నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో బుధవారం రాత్రి శ్రీ నల్లకట్ట సంతాన కామేశ్వరి సమేత శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలోని శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం నుంచి సుప్రభాత సేవ ఆరాధన స్వామి వార్లకు పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం విశేషాలంకరణ తీర్థ ప్రసాద వితరణ గావించారు. సాయంత్రం కళ్యాణ మూర్తులైన స్వామివార్లకు గ్రామాల్లో బ్రహ్మోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రారంభించాలి

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

:జిల్లా వ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను అన్ని గ్రామాలలో ప్రారంభించి వ్యవసాయ కూలీలకు, గ్రామీణ పేదలకు పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, డి.ఆర్.డి.ఏ, టి. నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వేలాదిమంది పనులు లేకపోవడంతో ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలపైన కక్ష సాధింపు చర్యలు మానుకొని వివిధ పనులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర



ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న వారందరికీ జాబ్ కార్డులు ఇచ్చి పని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, జిల్లా నాయకులు వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

వలిగొండ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పట్టణంలో ని మల్లె పెల్లికి చెందిన మల్ల బుచ్చయ్యకు 60 వేల రూపాయల చెక్, మల్ల రిత్విక శ్రీకాంత్ కు 23 వేల రూపాయల చెక్కు, కొక్కల శ్రీశైలముకు 11,500 రూపాయల చెక్కు, గొల్ల పుష్పకు 37 వేల రూపాయల చెక్కు, సుంకోజు సుష్మ కు 60 వేల రూపాయలు చెక్ లు మంజూరు కాగా గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి నరసింహ, పల్లెర్ల రాజు, సుధాకర్,రేగు శ్రీనివాస్, యారా వెంకటేశం, బుంగమట్ల యాదగిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం

బీబీనగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహాదేవపురం గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం దేవాలయ ఆవరణలోని కళ్యాణ మండపం పై వేణుగోపాలస్వామి రుప్మిని సత్యభామ కళ్యాణం కనుల పండుగ జరిగింది. బ్రహ్మోత్సవాల భాగంగా కళ్యాణ మండపం తో పాటు ఆలయాన్ని కొబ్బరి, మామిడి తోరణాలతోపాటు వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు. భువనగిరి స్వర్ణ గిరి ఆలయం నుండి వేణుగోపాలస్వామి ఆలయం కు చేరుకొని అర్చకులు ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా పట్టు వస్త్రాలు, తలంబ్రాలు ఆలయ అర్చకులు శ్రీమన్నారాయణ చార్యులు, దేవస్థాన చైర్మన్ కవాడపు శివారెడ్డి, కార్యనిర్వహణాధికారి రుద్ర వెంకటేశం, కమిటీ సభ్యులకు అందజేశారు. దేవతామూర్తులను శుద్ధ జలం పంచామృతంతో అభిషేకం చేశారు దేవాలయ పురోహితుడు శ్రీమన్నారాయణ చార్యులు ఆధ్వర్యంలో కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు వేణుగోపాల స్వామి రుక్మిణి సత్యభామల కళ్యాణం తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా దేవాలయ ఆవరణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసిల్దార్ శ్రీధర్, ఆర్ ఐ వెంకట్ రెడ్డి తో పాటు మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు, రాష్ట్ర మాజీ షిప్స్,గొర్ట్స్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. మండలంలోని మక్త అనంతరం గ్రామంలో మహాదేవ కళ్యాణ మహోత్సవం అనంతరం గురువారం తెల్లవారుజామున విమాన రథోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.నాయకులు ధర్నాబోయిన కిలందర్ ముదిరాజ్ , బింగి ఐలయ్య యాదవ్ , గ్యార వెంకటేష్, ధర్నాబోయిన కిరణ్ ముదిరాజ్ , ధర్నాబోయిన మహిపాల్ ముదిరాజ్ , ఎలిమినేటి బసవ రెడ్డి, బండమీది వెంకటేష్ గౌడ్ , శ్రీరామ్ జంగయ్య ముదిరాజ్ , బాలబోయిన బాల నరసింహ యాదవ్ , ధర్నాబోయిన జంగయ్య ముదిరాజ్ , బాత్క రవి యాదవ్ ,మారబోయిన వర్మ ముదిరాజ్,కనకబోయిన నరసింహ్మ ముదిరాజ్ , పుట్ట జనార్దన్, బాల బోయిన మహేష్ యాదవ్ , తదితర నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వలిగొండలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

వలిగొండ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 140వ పోలింగ్ బూత్ లో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించగా మొత్తం 79 మంది ఓటర్లకు గాను పోలింగ్ సమయం ముగిసే వరకు 75 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు పిఓ ప్రదీప్, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు. పోలింగ్ సరళిని అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్ లు వేరు సమయాలలో పరిశీలించారు. దేవి విధంగా అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ వద్ద స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం మీద ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిశాయి. ప్రశాంతంగా

## జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాలను వారికి అప్పగించాలి

మోత్కూర్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మోత్కూర్ మండల కేంద్రంలో ఉన్న 26 మంది జర్నలిస్టులకు ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలను వారికి అప్పగించడానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చొరవ తీసుకొని సహకరించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట్ నర్సు ప్రభుత్వాన్ని కోరారు గురువారం ఆయన మోత్కూర్ లో విలేకరులతో మాట్లాడుతూ మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 161 సర్వే నెంబర్లు ఒక ఎకరం ఇరువైగుంటల భూమిని 26 మంది జర్నలిస్టులకు ఒక గుంట ఇరవై ఒక్కొ గజాల చొప్పున కేటాయించి గత ప్రభుత్వం వారికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిందని ఆ స్థలాన్ని వారి కేటాయించే విధంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల వారికి సహకరించాలని ఆయన కోరారు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పాలకులు చొరవ చూపకపోవడం శోచనీయమని విమర్శించారు. ఎలాంటి వేతనాలు లేకుండా పనిచేసే జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి మంజూరైన ఇండ్ల స్థలాల విషయంలో ఏ సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించి జర్నలిస్టులకు ప్లాట్లను అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ చొరవ తీసుకొని సమస్య పరిష్కరించేలా



చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం జర్నలిస్టులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక ప్రజా ఉద్యమాలలో పాత్రికేయుల పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో పనిచేసేలా వారికి ఆరోగ్య శ్రీ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని ప్రవేశ పెట్టి, అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషను కార్డులను వెంటనే మంజూరు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్ అయిన జర్నలిస్టులకు కేరళ, తమిళనాడు రాష్ట్రాల తరహాలో పింఛన్ పథకం ప్రవేశ పెట్టాలని, ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పసునూరి చంద్రా రెడ్డి, పానుగుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్




బీబీనగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 125 పోలింగ్ కేంద్రంలో మొత్తం 26 ఓట్లకు గాను 25 ఓట్లు పోల్ అయ్యాయని, ఇందులో 12పురుషులు, 13 మహిళలు ఉన్నారని,96.15 శాతం నమోదయినట్లు సహాయ ఎన్నికల అధికారి, తహసిల్దార్ శ్రీధర్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా 144 సెక్షన్ తో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ కేంద్రాన్ని ఆర్డిఓ కృష్ణారెడ్డి సందర్శించారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు జరుగుతుందని సాయంత్రానికి ఎన్నికల ఫలితాలు వెల్లడించనున్నట్లు అధికారులు తెలిపారు.

## వైభవంగా శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణం

రామన్నపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండలంలోని సిరిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ పార్వతి పరమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా దేవస్థానం చైర్మన్ రాపోలు రమేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణం వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, జినుకల ప్రభాకర్, గంగుల రాజిరెడ్డి, పూస బాల కిషన్, రాపోలు నరసింహ, అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, సిరిగిరెడ్డి నర్సి రెడ్డి, మేక అశోక్ రెడ్డి, బడుగు రమేష్ బాబు, పున్న రమేష్, వనం చంద్రశేఖర్ గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, కోనూరు ముత్తయ్య, అప్పం లక్ష్మీనర్సు, కునూరు రమేష్, పబ్బు మచ్చేందర్, పున్న అమరేందర్, శివరాత్రి రఘుపతి తదితరులు పాల్గొన్నారు



## ఓటు హక్కు వినియోగించుకున్న టీచర్లు

**తిరుమలగిరి పోలింగ్ కేంద్రంలో 56 ఓట్లు నమోదు**

తిరుమలగిరి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త.



తిరుమలగిరిలోని 141 పోలింగ్ కేంద్రంలో గురువారం జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలల్లో 56 ఓట్లు నమోదయినాయి. మొత్తం ఓట్లు 59 గాను 56 ఓట్లు పోలింగ్ అయినాయి.ఇందులో పురుషులు 44 ఓట్లు, మహిళలు 12 ఓట్లు పోలైనాయి.ముగ్గురు ఓట్లు వేయకుండా ఉన్నారు.పోలింగ్ శాతం 94.92 గా నమోదైంది. ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది.

## పందెం కోళ్ల రాయుళ్లపై కేసు నమోదు

మద్దిరాల /ఫిబ్రవరి 27: ప్రభాత వార్త:



మండల పరిధిలోని సందుపట్ల గ్రామంలో తేదీ 26 02 2025 మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల కు నమ్మదగిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన పాల్వాయి సురేష్ కొరవి మహేష్, మరిపెడ మండలం ఉకల్ గ్రామానికి చెందిన గార్ల లక్ష్మణ్ భుక్యా శ్రీను నాగారం మండలం పస్తాల గ్రామానికి చెందిన బొజ్జ ఎల్లయ్య అను వ్యక్తులు కలిసి నాలుగు పందెం కోళ్ళతో డబ్బులు పందెం గా పెట్టి ఆడుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు మద్దిరాల ఎస్ ఐ వీరన్న అక్కడికి వెళ్లి పందెం కోళ్లను వాళ్లను పట్టుబడి చేసి వారి వద్ద నుండి పందెం గా పెట్టిన రూపాయలు 4800,5 సెల్ ఫోన్లు, రెండు బైకులు, ఒక ఆటో 16 పందెం కోళ్ల కత్తులు సీజ్ చేసి వారి అందరిపై కేసు నమోదు చేయనైనది ఎస్ ఐ వీరన్న తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకమీదట ఎవరైనా ఎలాంటి జూదాలు బెట్టింగ్ ఆడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని తెలియజేశారు. వారి వెంట ఏ ఎస్ ఐ మల్లయ్య పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎస్పీ

)ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట



)ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్లో భాగంగా గురువారం చివ్వెంలా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఎస్పి సన్ ప్రీత్ సింగ్ తనిఖీ చేశారు. పోలింగ్ సరళని పరిశీలించారు. పరిస్థితిని సమీక్షించారు. అదేవిధంగా సూర్యాపేట పట్టణంలోని ఏ వివిఎన్ పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ తనిఖీ చేసి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వీర రాఘవులు,ఎస్సై మహేశ్వర్ , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు

మోతె.. ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



.ఉమ్మడి నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా మండలంలో 48 ఓటర్ లు ఉండగా అందులో 44 మంది ఉపాధ్యాయులు తమ ఓట్లను వినియోగించినట్లు పోలింగ్ అధికారి నాగలక్ష్మి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 161వ బూత్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రశాంత మైన వాతావరణం లో జరిగినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రలను ఇన్చార్జ్ తాసిల్దార్ వంశీ, ఎంపీడీవో ఆంజనేయులు, సిఐ రామకృష్ణారెడ్డి సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించి బందోబస్తు నిర్వహించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండలంలో 94.44 ఓటింగ్ నమోదు

తుంగతుర్తి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తుంగతుర్తి మండలంలో 94.44 ఓటింగ్ శాతం నమోదు అయినట్లు స్థానిక తహసిల్దార్ దయానందం తెలిపారు. మొత్తం 54 మంది ఓటర్లకు గాను 51 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. మొత్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించినట్లు తెలిపారు

## ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్

.నూతనకల్.. ఫిబ్రవరి 27 ప్రభాత వార్త.

.వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి,మండల తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఓటర్లు మొత్తంగా 41 మంది కాగా,పురుషులు 32 మందికి 30 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, మహిళలు 9 మందికి 9 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని,కాగా మొత్తంగా 41 ఓట్లకు గాను 39 ఓటర్ల ఓట్లు నమోదైనట్లు,95 ఓటింగ్ జరిగినట్లు వారు తెలిపారు.పోలింగ్ కేంద్రాన్ని సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవరావు పరిశీలించినట్లు వారు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను విధించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా పోలీస్ అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఎస్ ఎల్ బి సి టే న్నల్ ప్రమాదం

తుంగతుర్తి.ఫిబ్రవరి 27. ప్రభాతవార్త

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ సొరంగంలో జరిగిన ప్రమాదం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే జరిగిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఎల్ బి సి తెన్నల్ సొరంగం పనులు జరుగుతున్నప్పుడు లీకవుతున్న నీ టి ఊటను గమనించాల్సి న బాధ్యత ప్రభుత్వ అధికారుల మీద పాలకుల మీద ఉన్నప్పటికీ నిర్లక్ష్యం చేయడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని అన్నారు ఈ ప్రమాదానికి పూర్తి బాధ్యత ప్రభుత్వాన్ని దేనిని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని ప్రమాదంలో 8 మంది కార్మికులు చిక్కుకోవడం దురదృష్టకరమని అన్నారు గత కెసిఆర్ ప్రభుత్వం ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ముందే గ్రహించి ఆ సొరంగ పనిని ప్రారంభించలేదని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కమిషన్ల కోసం కక్కుర్తి పడి సొరంగ పనిని ప్రారంభించడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని ఇది ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమైన అని అన్నారు అంత పెద్ద కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ వద్ద రెండు మూడు పిల్లర్ల వద్ద ఇసుక కుంగిపోవడంతో కెసిఆర్ ప్రభుత్వం మీద న్యాయ విచారణకు కమిషన్ వేసిన ప్రభుత్వం సొరంగ ప్రమాదానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి బాధ్యత వహించాలని ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులకు ఏది జరిగిన ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు



## సూర్యాపేట వార్త

## వాటర్ ట్యాంకర్లతో పొలానికి నీటిని అందిస్తున్న మహిళా రైతు

**.పొట్ట దశకు వచ్చిన పంటను వదలలేకే కిరాయితో పొలానికినీళ్లు అందజేత.**

.నూతనకల్.. ఫిబ్రవరి 27 ప్రభాత వార్త.



.తనకు ఉన్న వ్యవసాయ క్షేత్రంలో బోర్లు ఎండిపోయి,బావులలో నీరు లేక, వస్తాయనుకున్న ఎస్సారెస్పీ జలాలు రాక పొట్ట దశకు వచ్చిన పంట ఎండిపోతుందని తీరా నోటికాడికి వచ్చిన పంటను వదులుకోలేక కిరాయి ట్యాంకర్లతో, ప్రైవేటు వ్యక్తుల బోర్ల నుండి నీటిని కొనుగోలు చేసి ఒక మహిళా రైతు తన పొలానికి నీటిని అందిస్తున్న సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్లగా మండల కేంద్రానికి చెందిన సాబాది రాజేశ్వరి అనే మహిళా రైతు తనకున్న మూడెకరాల పొలంలో వరి పంటను సాగు చేయగా, ఇప్పటివరకు తన పొలంలో గల బోరుతో నీటిని అందించింది.కానీ ఇప్పుడు రోజురోజుకూ పెరుగుతున్న ఎండలకు భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోరు నుండి నీరు రాక ఇటు ఎస్సారెస్పీ కాలువల ద్వారా ప్రతి ఏటా వచ్చేటువంటి నీరు రాక తాను పండించిన మూడు ఎకరాల పొలం ఎండిపోతుంటే చూసి ఊరుకోలేక కిరాయి ట్యాంకర్లతో నీటిని కొనుగోలు చేసి తన పొలానికి పారిస్తున్నట్లు మహిళా రైతు తన గోడును తెలిపారు.రైతులు తమ పంట పొలాలకు ఎస్ఆర్ఎస్పీ జలాలను విడుదల చేయాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ, వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో అనేకసార్లు ధర్నాలు నిర్వహించారు.అయినా చుక్కనీరు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతుబంధు రాక, రైతు భరోసా లేక, వేసిన పంటలు పండక రైతులు అన్ని విధాల నష్టపోతున్నారని, రైతులను ఆదుకునే నాధుడే కరువయ్యాడని మండల రైతులు, మహిళా రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు తమ నిర్లక్ష్యాన్ని విడనాడి రైతులకు కావలసిన ఎస్సారెస్పీ జలాలను విడుదల చేసి రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలని కోరారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**- భక్తుల జాగరణ, శివనామస్మరణతో మార్మోగిన కళ్యాణ మండపం**

*మేళ్లచెరువు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి కళ్యాణ మండపంలో మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవముల కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రాత్రి 11 గం.ల నుంచి ఉదయం 5గం.ల వరకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా సాగాయి. పుణ్యాహవచనం,అగ్ని ప్రతిష్ట, గణపతి హోమములు, ఏకాదశ మహాన్యాసపూర్వక శతరుద్రాభిషేకములు, సహస్రనామ అర్చనలు, వివిధ పారాయణములు, పంచసూక్త పఠనములు, మూలమంత్ర జపములు, శివపంచాక్షర జపములు, రుద్రహవనములు, కలశారాధన, మూలమంత్ర చతుర్వేద పఠనములు, మండపారాధనలు, లింగోద్భవ అభిషేకములు, ఎదుర్కోళ్ల ఉత్సవములు నిర్వహించారు. తదుపరి సకల విఘ్నాధిపతి విఘ్నేశ్వరుడికి తొలి పూజలు నిర్వహించి కళ్యాణతంతు ప్రారంభించారు. శివ పార్వతులను పట్టు వస్త్రములతో ముత్యాలు,



బంగారు ఆభరణములు, సుగంధ భరితమైన పూలమాలలతో దివ్యమనోహరంగా అలంకరించి ప్రత్యేక సేవలో తీర్చిదిద్ది సేవోత్సవం నిర్వహించారు. తదుపరి భక్తులందరికీ తీర్థ ప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,శివ విష్ణు వర్ధనశర్మ,శివధన ఒరుగంటి నర్సింహారావు,గుగులోతు పద్మ,మామిడి గణేష్,కర్నాటి సత్యనారాయణరెడ్డి,ఉన్నూరు వెంకటేశ్వర్లు,చినపంగు చినబాబు,చాగంరెడ్డి గోవిందరెడ్డి,సుంకరబోయిన చందర్‌రావు,పందిరి నాగిరెడ్డి,పసుపులేటి శంభయ్య,ఉప్పతల శంకర్,భావన వెంకటేశ్వరరావు,కమతం శ్రీనివాసరావు,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డితోపాటు జాతర కమిటీల సభ్యులు,భారీ సంఖ్యలో భక్తులు




## యాద్గార్‌పల్లిలో చింతరెడ్డి ప్రత్యేక పూజలు

**-మైసమ్మకుంటతండాలో అన్నదానం**

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా గురువారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లిలో జిల్లా మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు, అలయ ధర్మకర్త చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అధ్వర్యంలో అన్నదానం చేశారు. శ్రీ భూదేవి శ్రీదేవి సమేత లక్ష్మి చెన్నకేశ్వరస్వామి, శ్రీపార్వతి వర్ధిని సమేత అగస్తేశ్వరస్వామి వారి దేవాలయంలోస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.కళ్యాణం అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు వందలాదిమంది భక్తులకు అన్నదానం చేశారు. మైసమ్మకుంటతండాలో అన్నదానం:మిర్యాలగూడ మండలం వాటర్‌ట్యాంక్‌తండా గ్రామపంచాయతీ పరిధిలోని మైసమ్మకుంటతండాలో గురువారం మహాశివరాత్రిని పురస్కరించుకొనిరెండో రోజు శ్రీశ్రీశ్రీ పృధ్వీ లింగేశ్వరస్వామి దేవాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు ధనావత్ భాస్కర్‌రావునాయక్ అధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## పులి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు ఖాయం

*రాజపేట ఫిబ్రవరి 27 ప్రభాతవా*

టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నలగొండ రంగారెడ్డి ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన పులి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు ఖాయమని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ భీమా వ్యక్తం చేశారు. గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లాలోని పాలెం మండలాలలో పోలింగ్ కేంద్రాలను ఆయనే పరిశీలించిన తర్వాత రాజపేటలో విలేకరులతో మాట్లాడారు. పోలింగ్ సరళిని ఆయన అడిగి తెలుసుకున్నారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, దాచేపల్లి శ్రీనివాసులు నిండు భగవాన్ రెడ్డి, పెట్టు గాండ్ల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో నూరు శాతం పోలింగ్ నమోదు

*రాజపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం రాజపేట మండల పరిషత్ కార్యాలయంలో జరగగా నూరు శాతం పోలింగ్ నమోదయిందని పోలింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు రెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటలకు వరకు పోలింగ్ జరగగా ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. 144 సెక్షన్ అమలు చేశారు 46 మందిలో 35 మంది పురుషులు కాగా 9 మంది మహిళా టీచర్లు తమ ఓటును వినియోగించుకున్నట్లు చెప్పారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

*నల్గొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 27*

వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ గురువారం నల్గొండ కేంద్రంలో ఎన్జీ కళాశాల మరియు డైట్ కాలేజ్ సెంటెన్స్ కాలేజీలలో ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఓటర్లు మొత్తం 1940 కాగా పురుషులు 10 69 మహిళలు 871 మంది తమ ఓటు హక్కును వినియోగించ కున్నారూ ఓట్ల శాతం 94.65 నమోదైనట్లు వెల్లడించారు పోలింగ్ కేంద్రాల వద్ద ఎస్పి పర్యవేక్షణలో 144 సెక్షన్ విధించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా పోలీస్ అధికారులు బందోబస్తు చేశారు మరియు కలెక్టర్ ఎలా త్రిపాఠి ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళని తనిఖీ చేశారు

## వేంపల్లి లో వైభవంగా రథోత్సవం

*మెట్ పల్లి(మల్లాపూర్),ప్రభాతవార్త:*

మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పురాతన శివాలయం లో గురువారం రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా భక్తి,శ్రద్ధలతో నియమ నిష్ఠలతో ఆ మహా దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు, రాత్రంతా జాగరణలు నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి భక్తులు శివాలయం లో మొక్కులు చెల్లించుకుని, కోరికలు విన్నవించుకున్నారు.

## నేస్తం సంస్థ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 27*



ఎందరో విద్యార్థులకు పేదలకు నిస్వార్థ భావంతో సేవలందిస్తున్న నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు బిసి ఫైనాన్షియల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మల్లయ్య బట్టు పుట్టినరోజును పురస్కరించుకుని నార్కట్‌పల్లికి చెందిన మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని నిరుపేదలకు అనాధలకు నేస్తం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు టి.జి.లింగంగౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అన్నదానం చేసి మల్లయ్య భట్టుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు బండారు రాజ్యలక్ష్మి, జక్కల రాజశేఖర్, షణ్ముఖ చారి, నాగ చారి, మనం నిత్య అన్నదాన సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరు పట్ల హర్షం

*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 27*

జాతీయ సేవ పథకం,మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయం ఈ మధ్యలో నిర్వహించిన రెండు రోజుల సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమ నిర్వహణను మెచ్చుకొన్న తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఒకరోజు రెడ్ రిబ్బన్ క్లబ్,పీర్ లీడర్స్ కన్వెన్షన్ మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ మీద అవగాహన అవగా సదస్సును నిర్వహించుటకు నల్గొండ, సూర్యాపేట,యాదాద్రి భువనగిరి జిల్లాలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని రెడ్ రిబ్బన్ క్లబ్ కాలేజీలకు నిర్వహించుటకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అసిస్టెంట్ డైరెక్టర్ జి.రమేష్ తెలిపారు. నిధులు మంజూరు జరగడంపై మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కాజా అల్తాఫ్ హుస్సేన్ మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్. అల్వాల రవిలు ప్రతిపాదనలు పంపినందుకు సమన్వయకర్త డాక్టర్. మద్దిలేటి పసుపులకు, నిధులు మంజూరు చేసినందుకు తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆకుల రవి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి మరియు ఎన్ఎస్ఎస్ఎల్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ హరి కిషన్ రావులు పాల్గొన్నారు.



## నేడు బిసి కమిషన్ సభ్యుడి రాక

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



తెలంగాణ బిసి కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ ఈనెల 28న మిర్యాలగూడ పట్టణానికి రానున్నట్లు తహశీల్దార్ హరిబాబు తెలిపారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, బిసి సంక్షేమశాఖఅధికారి ఎస్తేరుతో కలిసి మాట్లాడుతూ రోడ్డు మార్కింగ్ గుండా ఉదయం పదిన్నర గంటలకు మిర్యాలగూడకు చేరుకొని స్థానిక మున్సిపల్‌కార్యాలయంలోని సమావేశమందిరంలో కులగణన, సమగ్ర కుటుంబ సర్వేపై సమీక్ష నిర్వహిస్తారన్నారు.

## ఘనంగా. నూతన శివలింగ ప్రతిష్టాపన

*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 27*



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెరువుగట్టు లో మహాశివరాత్రి రోజున శ్రీ సోమేశ్వర శివజ్ఞాన పీఠం నందు, పీఠానికి విచ్చేయు భక్తుల సౌకర్యార్థమై ఏర్పాటు చేసిన శివలింగం స్థాపన లింగోద్భవ సమయాన, అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగింది. శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు పోతుల పాటి రామలింగేశ్వర శర్మ,వారి కుమారుడు శశిధర్ శర్మల వేద మంత్రోచ్ఛరణల మధ్య శివలింగ స్థాపన తంతు అత్యంత భక్తి భావంతో ఘనంగా నిర్వహించినారు. కార్యక్రమంలో శ్రీ సోమేశ్వర శివ జ్ఞానపీఠ అధ్యక్షురాలు పోతులపాటి అరుణ, ధర్మాధికారి జయారపు రామకృష్ణ, సత్యనారాయణ,శివలింగ స్థాపనకు సహకరించిన దాతలు చోళ్ళేటి రామకృష్ణ చారి,చోళ్ళేటి పార్వతమ్మ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తాటి రామచంద్రం వర్ధంతి వేడుకలు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటి రామచంద్రం ప్రధమ వర్ధంతి వేడుకలను స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమలాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సుర్వి నర్సింహాగౌడ్, ఎం.ఎ.ఖయ్యూం, సామకూర రాజయ్య, నల్ల నర్సింహా, ఎస్‌కె.జానీబాబు, చింతల సాయిలు, చెరుకు లింగస్వామి, ఊదరి నర్సింహా, వర్కాల రవి, ఎండి.చాంద్‌పాషా, ముత్యాల గణేష్, బొడిగె బాలక్రిష్ణ, ఊదరి యాదయ్య, చెరుకు లింగస్వామి తదితరులున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

*చౌటుప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని ప్రభుత్వ జెడ్పీ ఉన్నతా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాతంగా ముగిశాయి. మొత్తం 109 ఓట్లు ఉండగా 103 మంది ఉపాద్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 56 మంది పురుషులు, 47 మంది పురుషులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 97.16 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు తహశీల్దార్ హరిక్రిష్ణ తెలిపారు.

## గొల్లగూడెం రోడ్డుకు మరమ్మతులు

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామ పరిధిలోని గొల్లగూడెం రోడ్డులో ఏర్పడిన పెద్ద పెద్ద గోతులను మహా శివరాత్రిని పురస్కరించుకుని బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ స్పందించి తన సొంత నిధులతో గొల్లగూడెంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేలా రోడ్డులో మట్టి పోయించారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం గ్రామ బిజెపి నాయకులు లింగస్వామి, గోదుమగడ్డ నరేందర్‌రెడ్డి, మధురెడ్డి, రజింత్‌రెడ్డి, సుర్వి వెంకటేశంగౌడ్, నరేష్‌గౌడ్ గ్రామ ప్రజలు తదితరులున్నారు.

## ప్రాచీన శివాలయంలో ప్రత్యేక పూజలు

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



మహా శివరాత్రి ఉత్సవాల సందర్బంగా మండల కేంద్రంలోని ప్రాచీన శివాయలంలో కొలువైన శ్రీ రామ లిగేశ్వర స్వామి బ్రహోత్సవాల్లో భాగంగా గురువారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన ఊరుగింపును ఆయన ప్రారంభించారు. ఈ వేడుకల్లో ఆలయ అధ్యక్షులు పాలకుర్ల సతీష్‌గౌడ్, గౌరవ అధ్యక్షులు పాలకుర్ల యాదయ్యగౌడ్, బిజెపి ఉపాధ్యక్షులు బచ్చనగోని దేవేందర్, దాసోజు వెంకటాచారి, భాస్కర నర్సింహా, వీరమల్ల కేశవులు, పాలకుర్ల గిరి, జక్కర్తి భిక్షం, సూరపల్లి జవహార్, బిజెపి నాయకులు తదితరులున్నారు.

## పశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని 7 మండలాల్లో గురువారం నిర్వహించిన ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్‌ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉదయం 8 గం.ల నుంచి సాయంత్రం 4గం.ల వరకు నిర్వహించిన పోలింగ్ 95.03 శాతంగా నమోదైంది. గరిడేపల్లిలో మొత్తం 94 మంది ఓటర్లకు గాను 89 మంది టీచర్లు, అధ్యాపకులు ఓటుహక్కును వినియోగించుకున్నారు. అలాగే హుజూర్‌నగర్‌లో మొత్తం 185 మందికి గాను 178 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మఠంపల్లిలో మొత్తం 34 మంది టీచర్ ఓటర్లు ఉండగా అందరు ఓటుహక్కును వినియోగించుకోవడం జరిగింది. అలాగే నేరేడుచర్లలో 95 మందికిగాను 88 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. పాలకీడులో 22 మందికిగాను 20మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మేళ్లచెరువులో 21 మంది ఓటర్లకుగాను 20 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. చింతలపాలెం లో 12 మందికిగాను 11 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా నియోజకవర్గంలో 463 మందికి 440 మంది టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*



వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 131 వ పోలింగ్ బూత్ లో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించగా మొత్తం 46 మంది ఓటర్లు ఉండగా 43 మంది ఓటు హక్కును పోలింగ్ సమయం ముగిసే వరకు వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 25 మంది, మహిళలు 18 మంది ఓటు వెయ్యగా 93.47 శాతం వినియోగించుకున్నట్లు తహసిల్దార్ రవికుమార్ తెలిపారు. పోలింగ్ సరళిని ఆర్డీవో కృష్ణారెడ్డి, యాదగిరిగుట్ట ఏసిపి సైదులు పరిశీలించారు. పోలింగ్ బూత్ వద్ద స్థానిక ఎస్సై కృష్ణయ్య భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. అనంతరం పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.

## కూరెళ్ల త్రికూట ఆలయంలో అన్నదాన కార్యక్రమం

*ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:*

మండలంలోని కూరెళ్ల గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా త్రికూట శివాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిఎల్ డిప చైర్మన్ మోతే పిచ్చిరెడ్డి, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ మోతే పూలమ్మ,అన్నదానం దాతలు ఇరుకుల్ల లావణ్య శ్రీనివాస్, మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య, నాయకులు రమేష్, పాపయ్య , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి ఆర్థిక సహాయం

*బీబీనగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:*



మండలంలోని రహీం ఖాన్ గూడెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో నిర్మించే శివాలయం పునర్నిర్మాణం, బ్రహ్మోత్సవాలకు గాను గ్రామానికి చెందిన రావుల నవీన్ కుమార్ 31,116 రూపాయల ఆర్థిక అందజేశారు. సహాయాన్ని కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవి కుమార్ , అలయ కమిటీ చైర్మన్ పంజాల విజయ్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ గన్నేబోయిన సత్యనారాయణ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ జంగయ్య యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు మక్తాల శ్రీశైలం గౌడ్, అల్వాల కాటమయ్య గౌడ్,పంజాల రామారావు గౌడ్ ఎలిమినేటి శంకర్ రెడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ కార్మికు కుటుంబాల సంక్షేమమే రెయిన్ ఇండస్ట్రీస్ ధ్యేయం

*మేళ్లచెరువు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

మండలంలోని రామాపురం గ్రామపంచాయితీ పరిధిలోగల రెయిన్ ఇండస్ట్రీయస్ ప్రియా సిమెంట్ పరిశ్రమలో గురువారం జరిగిన ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్, పిఆర్‌వో, ఆర్గనైజేషన్ నిధి ఆఫ్‌కే నికత్ సమావేశంలో పరిశ్రమ జనరల్ మేనేజర్ ఆవుల సీతారాంరెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలో పని చేస్తున్న ఉద్యోగుల, కార్మికుల, వారి వారి కుటుంబాల సంక్షేమమే ప్రధాన ఆశయమని అన్నారు. ఉద్యోగ, కార్మిక కుటుంబాలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు అన్ని విధాలుగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అన్నారు. ఉద్యోగుల భవిష్యనిధి, అవగాహన మరియు పిఎఫ్ ఫండ్ గురించి ఉద్యోగ కార్మికుల పోదుపుల గురించి, భవిష్యత్ గురించి చర్చించారు. ఉద్యోగ కార్మికుల ఆర్థిక పరిస్థితులు, భవిష్యత్ మంచిగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ రాంబాబు,నోడల్ ఆఫీసర్ రాం ప్రసాద్,డీజిఎం చెరుకువాడ వెంకటేశ్వరరావు,రాజశేఖర్‌తోపాటు పరిశ్రమ అన్ని విభాగాల అధికారులు,ఉద్యోగులు,కార్మికులు పాల్గొన్నారు.




## శివపాతాక జెండా ఆవిష్కరణ

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*



బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో గురువారం పట్టణ కేంద్రంలోని హౌసింగ్ బోర్డులో గల శాఖలో మహాశివరాత్రి సందర్భంగా శివ పతాక జెండా ఆవిష్కరించారు. ఇన్చార్జి బికే చంద్ర అక్కయ్య మాట్లాడుతూ బ్రహ్మకుమారీస్ సంస్థ స్థాపించి నేటికీ 89 సంవత్సరాలు పూర్తయిందని,స్వయంగా పరమశివుడు ద్వారా స్థాపించబడినటువంటి ఈ సంస్థ మానవాళికి ఎన్నో ఆధ్యాత్మిక సేవలు అందిస్తూ ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విశ్వంలో శాంతి స్థాపన కోసం బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో చేస్తున్న ఉచిత సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఎం బాలేశ్వర్, బికె రామేశ్వర్, ఎం శ్రీనివాస్, బ్రహ్మచారి, బికె ముత్తిరెడ్డి, బికె అరుణ, ప్రేమలత, సరస్వతి, లావణ్య, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాలు అందించిన స్థానిక నాయకులు

*వలిగొండ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*



మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన మచ్చ మైసయ్య అనారోగ్యంతో మృతిచెందగా అదే గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి అతని పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించి పదివేల రూపాయల అధిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట జడిగే బిక్షపతి, మొగిలి పాక రమేష్, సురేందర్, శేఖర్ రెడ్డి, ముత్యాలు, దుర్గయ్య, చంద్రయ్య, నవీన్, స్వామి తదితరులు ఉన్నారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మామిడి సత్తిరెడ్డి అతని పార్థివ దేవం పై పూలమాలలు వేసి నివాళులర్పించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య, ముద్దసాని రఘుపతి రెడ్డి, యాస అంజిరెడ్డి, నరేందర్ చారి, పాపయ్య, జరిగే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు రంజాన్ సరుకుల పంపిణీ

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*




:అల్ ఇమాం విద్యా సంస్థ ప్రతినిధి షహీద్ ఫహీం హైదరాబాద్ వారి సౌజన్యంతో గురువారం భువనగిరి లోని పారిశ్రామిక వాడలో అల్ ఇమాం సంస్థ ఉపాధ్యక్షుడు, ప్రాజెక్టు ఇంఛార్జి సయ్యద్ రజా హుస్సేన్ ఆధ్వర్యంలో ముస్లిం పేదలకు రంజాన్ గిఫ్ట్ ప్యాకేజ్ లు పంపిణీ చేశారు. పవిత్ర రమజాన్ మాసంలో అందరితో సమానంగా పేదలు సైతం ఉపవాస దీక్షలు (రోజాహ్) పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సయ్యద్ అద్నాన్ రజా, షియా ముస్లిం పెద్దలు లాయఖ అలీ పాల్గొంటున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

*రామన్నపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 139 పోలింగ్ కేంద్రంలో మొత్తం 59 ఓట్లకు గాను 57 ఓట్లు పోల్ అయ్యాయని, ఇందులో 35 పురుషులు, 22 మహిళలు ఉన్నారని సహాయ ఎన్నికల అధికారి, తాసిల్దార్ లాల్ బహదూర్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా 144 సెక్షన్ తో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మార్చి 3న ఓట్ల లెక్కింపు జరుగుతుందని సాయంత్రానికి ఎన్నికల ఫలితాలు వెల్లడించనున్నట్లు అధికారులు తెలిపారు

# శ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు



చౌటుప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో 51వ మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా బుధవారం అర్ధరాత్రి శ్రీ అన్నపూర్ణ కాశీవిశ్వేవ్వర్ల వారి కల్యాణ మహోత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా ఉదయం నుంచే వేలాది మంది భక్తులు ఆలయానికి చేరుకుని పూజలు జరిపారు. భక్తి శ్రద్ధలతో అభిషేకాలు, గణపతిపూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక గాంధీ పార్కులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో శ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణోత్సవం వేడుకలను అర్ధరాత్రి వరకు అంగరంగ వైభవంగా జరిగింది. ఉప్పల కృష్ణ నివాసం నుంచి అమ్మవారి అలంకరణ, స్వామి వారి అలంకరణ అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన రథంపై కోలాట మహిళల జయజయ ధ్వనుల మధ్య జాతీయ రహదారి నుంచి ఆలయం వరకు, అక్కడి నుంచి గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన కల్యాణ మండపం వరకు ఎదుర్కోళ్లను నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తజనుల జయజయ ధ్వనులు, వేద పండితుల మంత్రోత్సవాల మధ్య ఉప్పల వెంకయ్యగుప్తా-వెంకటమ్మ దంపతుల కుమారులు ఉప్పల కృష్ణ-కుసుమ, అశోక్‌కుమార్-పద్మలు కళ్యాణం కడు కమనీయంగా నిర్వహించారు. వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, బొంగు లావణ్య జంగయ్యగౌడ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బొబ్బిళ్ల మురళి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, నల్ల పర్వతాలు యాదవ్, పోలోజు శ్రీధర్‌బాబు, బొడిగె బాలక్రిష్ణగౌడ్, సందగళ్ల సతీస్, తాడూరి శిరీష పరమేష్, సుర్వి నర్సింహా, దాడి సురేందర్‌రెడ్డి, ఊడుగు రమేష్, గోశిక నర్సింహా, ఊడుగు రమేష్, ముత్యాల భూపాల్‌రెడ్డి, మంచికంటి భాస్కర్‌గుప్తా, చింతల తిరుమల్‌రెడ్డి, కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, వర్కాల రవి, బడుగు లక్ష్మయ్య, బడుగు శ్రీరాములు, బడుగు మాణిక్యం, పోలోజు రాజు, కొసనం రాంరెడ్డి, కాసుల రఘు, మునుకుంట్ల సత్యనారాయణ, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన పూజారి పెద్ది సుధాకర్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు కళ్యాణం నిర్వహించారు. కల్యాణ అనంతరం లింగోద్భవ సమయంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లైటింగ్ ప్రభలను ప్రారంభించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

## - ఉత్సాహభరితంగా సాగిన శివపార్వతుల నృత్య ప్రదర్శనలను తిలకించిన 2 లక్షల మంది భక్తులు

మేళ్లచెరువు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త





స్థానిక శ్రీఇష్టకామేశ్వ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో బుధవారం రాత్రి 8 లైటింగ్ ప్రభలను భారీ నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక లైటింగ్ ప్రభను మాజీ మం త్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ప్రారంభించారు. రాత్రి 10 గం.ల నుంచి ఉదయం 4గం.ల వరకు సాగిన ప్రభోత్సవం, శివపార్వతుల నృత్య ప్రదర్శనలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను సుమారు 2లక్షల మంది భక్తులు తిలకించారు. ఆలయ ప్రాంగణంలో ఎద్దుల పందెములు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. అన న్న ప్రసాద వి తరణ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది. భజన కోలాటముల పోటీలు, వివిధ సా ంస్కృతిక కార్యక్రమాలు, రంకులరాట్నమలు, వీల్ చైర్లు, పలు రకాలసర క్‌స్‌లు భక్తులందరికీ ఆకట్టుకుంటునా న్నయి. ఎటు చూసినా లక్షలాది మంది భక్తులతో ఆలయ పరిసరాలన్నీ భారీ జనసందోహంతో మేళ్లచెరువు అంతా నిండైన కళకళలాడుతూ విద్యుత్ లైటింగ్‌లతో లక్షలాది మంది భక్తులను కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వచ్చిన భక్తులంతా సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తూ మిఠాయి,గాజులు, వివిధ రకాల దుకాణముల వద్ద శ్రద్ధగా తమకు కావలసినవన్నీ కొనుగోలు చేస్తున్నారు. ఈ కార్యక్రమాల సందర్భంగా పోలీస్ బందోబస్తు భారీ స్థాయిలో నిర్వహించి కార్యక్రమాలన్నీ ప్రశాంతంగా జరిగేందుకు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు భారీ సంఖ్యలో ఉన్న పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ కార్య క్రమాల్లో ఆర్డీవో శ్రీనివాసులు,డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి,సిఐ రజితారెడ్డి,ఎస్‌ఐ పరమేష్.తహసిల్దార్ జ్యోతి,ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ,మహ్మద్ అబ్దుల్ ఫ రీద్,ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొట్టె పద్మసైదేశ్వరరావు,గాయం గోపిరెడ్డి,చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి,కాకునూరు భాస్కర్‌రెడ్డి,శెట్టి రామచంద్రరావు,ఇరిగెల రామకృష్ణారెడ్డి,ముడెం శ్రీనివాసరెడ్డితోపాటు పలు శాఖల అధికారులు,మాజీ ప్రజా ప్రతినిదులు,గ్రామ పెద్దలు,ధర్మకర్తలు, జాతర కమిటీల సభ్యులు,లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ డివిజన్‌లో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

## -భారీగా పోలింగ్ నమోదు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ, నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని పది మండలాల్లోగురువారం నిర్వహించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌మాలేపాటితెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఉమ్మడి నల్లగొండ,ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా డివిజన్ పరిధిలోని పది మండలాలలోని 11 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించిన పోలింగ్ 1314 మంది ఓటర్లకు గాను 1248(741 మంది పురుషులు),507 మహిళలు) ఓటర్లు (94.98శాతం) తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. ఓటర్ల పోలింగ్ పకడ్బందీగా, పటిష్ట నిర్వహణకు మిర్యాలగూడ డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు అధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 144సెక్షన్ అమలు చేస్తూఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్‌వివరాలను అందుబాటులో ఉంచారు. పట్టణంలోని రెండు పోలింగ్ కేంద్రంలో 775 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటే మిగిలిన 9 మండలాలలోని 9 పోలింగ్ కేంద్రాలలో 573 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. మండలాల వారిగాపోలింగ్ సరళిని పరిశీలిస్తే మిర్యాలగూడ పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 181 పోలింగ్‌కేంద్రం-335/336(94.65శాతం), జిల్లా పరిషత్ బకాల్‌వాడ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 182 పోలింగ్ కేంద్రంలో 456/439(96.43శాతం),దామరచర్ల-183 పోలింగ్ కేంద్రంలో 56/54(96.43శాతం), అడవిదేవులపల్లి-184 పోలిగ్ కేంద్రంలో 8/8(100శాతం), నిడమనూర్-185పోలింగ్ కేంద్రంలో 49/47(95.92శాతం), త్రిపురారం-186 పోలింగ్ కేంద్రంలో 77/75(97.40శాతం), అనుముల- 187 పోలిగ్ కేంద్రం91/86(94.51శాతం), తిరుమలగిరి(సాగర్) 188 పోలింగ్ కేంద్రంలో 42/39(92.86శాతం), వేములపల్లి-189 పోలింగ్ కేంద్రంలో 45/40(88.89శాతం), మాడ్గులపల్లి- 190 పోలింగ్ కేంద్రంలో 32/30(93.75శాతం), పెద్దవూర- 191 పోలింగ్ కేంద్రంలో 103/94(91.26శాతం)పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పనతో పాటు అవసరమైన అన్ని ఏర్పాట్లుచేసినట్లు తెలిపారు. పటిష్టమైన భద్రత మధ్య అయా పోలింగ్ కేంద్రాల్లోని బ్యాలెట్ బాక్స్‌లను నల్లగొండ డిఆర్సీ కేంద్రానికి తరలించినట్లు సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ తెలిపారు. అయన వెంట తహశీల్ధార్ హరిబాబు, సిఐ పి.నాగార్జున, అర్ఐ రామకృష్ణలున్నారు.

